
# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - బుధవారం 17 జూన్ 2026 | సంపుటి: 10 | సంచిక: 163 | పేజీలు: 8+4 | వెల రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |


## శ్రీ పెరియాళ్వార్ ఉత్సవాలు ప్రారంభం



3






# సీఎం చంద్రబాబు.. సింగపూర్ టూర్ సక్సెస్

## సుర్బానా జురాంగ్, దిగ్గజ కంపెనీలతో చర్చలు సఫలం

ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడుల హబ్గా మార్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనలో రెండవ రోజు సరికొత్త రికార్డులను సృష్టించారు. మంగళవారం అంతర్జాతీయ వేదికలపై ఏపీ పారిశ్రామిక విధానాలు, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని చాటిచెబుతూ గ్లోబల్ ఇన్వెస్టర్లను రాష్ట్రానికి ఆహ్వానించారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణంతో పాటు ఐటీ, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ వంటి అత్యాధునిక రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతోనూ, దిగ్గజ కంపెనీలతోనూ కీలక భాగస్వామ్యాల దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేశారు.

(సింగపూర్, అమరావతి- పి.మీరాహుస్సేన్, మనం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి): ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన రెండో రోజు పతాక స్థాయికి చేరింది. ప్రతిష్ఠాత్మక 'వరల్ సిటీస్ సమ్మిట్‌లో' లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. భవిష్యత్తు నగరాల రూపకల్పన, సుస్థిర అభివృద్ధిపై ప్రసంగించారు. ప్రపంచ స్థాయి రాజధానిగా 'అమరావతి' ప్రాజెక్టును గ్లోబల్ వేదికపై ...మిగతా 2లో





# ప్రజా భద్రతలో ఏపీ.. విశిష్ట పురోగతి

రెండేళ్లలో శాంతిభద్రతలు, మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణ

పారదర్శకత, జవాబుదారీతనంతో సమగ్ర సంస్కరణలు

రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత వంగలపూడి

అమరావతి, జూన్ 16,(మనం ప్రత్యేక ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల రక్షణ, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల అరికట్టడం, విపత్తుల నిర్వహణ, జైళ్ల సంస్కరణలు, పోలీసు సంక్షేమం వంటి అన్ని రంగాల్లో సమగ్ర సంస్కరణలను చేపట్టి విశేష ఫలితాలు సాధించిందని రాష్ట్ర హోం వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వంగలపూడి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ...మిగతా 2లో



# వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి..

(పి.మీరాహుస్సేన్ ఖాన్ విజయవాడ,బ్యూరో)ః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా దేశం అన్ని రంగాల్లో అపూర్వ అభివృద్ధి సాధించిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన విశిష్ట వ్యక్తులు, మేధావులతో సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠ గణనీయంగా పెరిగిందని, జి-7 వంటి అంతర్జాతీయ సమావేశాల్లో సైతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోసం ప్రపంచ నేతలు ఎదురుచూసే స్థాయికి దేశం ఎదిగిందని పేర్కొన్నారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన దేశ అభివృద్ధి చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. నెహ్రూ ...మిగతా 2లో



# వెన్నుపోటు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

విధ్వంస పాలనకు ముగింపు..

అభివృద్ధి పాలనకు శ్రీకారం

జగన్ పాలనలో జడత్వం.. కూటమి పాలనలో జోరు..ఐదేళ్ల: మంత్రి సవితమ్మ

2

# మైనారిటీల అభివృద్ధికి రూ.40 కోట్ల అదనపు నిధుల విడుదల స్వాగతార్హం

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్



అమరావతి,జూన్,16 (మనం ప్రత్యేక ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం అమలుకోసం మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.40 కోట్ల అదనపు నిధులను విడుదల చేయడం హర్షణీయమని ...మిగతా 2లో



# రైతు సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

వైసీపీ హయాంలో బకాయిలు.. కూటమి హయాంలో చెల్లింపులు

2

- ధాన్యం బకాయిలుగా ఉన్న రూ.1,674 కోట్ల చెల్లింపు
- రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా
- మామిడి, ఉల్లి, పొగాకు, కోకో రైతులకు రూ.588 కోట్ల సహాయం
- రైతు వ్యతిరేక ప్రచారాలకు ప్రజలే సమాధానం చెబుతారు
- రైతు కుటుంబానికి భద్రత ఇదే కూటమి పాలన: మంత్రి అచ్చెన్నాయుడు

# ఆక్వా రంగానికి అండగా ఉంటాం



అక్వాను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

జగన్‌కు తమ గోడును వివరించిన రైతులు

భరోసానచ్చి ధైర్యం కల్పించిన మాజీసీఎం జగన్

తాడేపల్లి, జూన్ 16 (మనం న్యూస్): ఆక్వా ఫీడ్ ధరలను నెలాఖరు లోగా తగ్గించకపోతే, జూలై 1 లేదా 2న రైతులతో కలిసి ఆందోళన చేస్తామని మాజీ సీఎం వైయస్ జగన్ చెప్పారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆక్వా రైతులతో పాటు, ఏపీ ప్రాన్ ఫెడరేషన్ ప్రతినిధులు వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డిని కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. అన్నింటినీ సావధానంగా విన్న వైయస్ జగన్, ఆక్వా రైతులకు భరోసా ఇచ్చారు. మా ప్రభుత్వ హయాంలో ఆక్వా రంగానికి పూర్తి అండ ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇస్తామన్నాం అదే విషయాన్ని మ్యానిఫెస్టోలో కూడా పెట్టాం. అమలు చేశాం 57 నెలల్లో ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీకి రూ.3,306 కోట్లు ఖర్చు పెట్టామని జగన్ వెల్లడిచార. 2014-19 మధ్య అదే యూనిట్ విద్యుత్కు రూ.3.85 చివరి 6 నెలల ముందు ...మిగతా 2లో

# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



విజయవాడ ఇంద్రకీలాద్రి జూన్ 16(మనం న్యూస్): కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీశాఖ మంత్రి ప్రహ్లాద్ వెంకటేష్ జోషి మంగళవారం ఉదయం ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి వెంట విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు సుజనా చౌదరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీసీ నాయకుడు లాకా వెంగళరావు యాదవ్ తదితరులు ఉన్నారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న కేంద్రమంత్రికి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి.కె. శీనానాయక్ ఘన స్వాగతం పలికారు.

అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ వేద పండితులు కేంద్రమంత్రికి వేదాశీర్వచనం అందజేయగా, దేవస్థానం అధికారులు తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం ఆలయ విశిష్టతలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో మంత్రి ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పి. రాఘవరాజు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి పర్యటన సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది.

# అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరను దుర్గమ్మకు సమర్పించిన చేనేత కళాకారుడు



విజయవాడ ఇంద్రకీలాద్రి, జూన్ 16 ( మనం న్యూస్): అగ్గిపెట్టెలో ఇమిడిపోయే అత్యంత అరుదైన పట్టుచీరను తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు, 'చేనేత కళారత్న' పురస్కార గ్రహీత నల్ల విజయ్కుమార్ మంగళవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారికి సమర్పించారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ పట్టుచీరను ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్కు అందజేసి అమ్మవారికి అలంకరించాలని కోరారు. తన తండ్రి, ప్రముఖ చేనేత శిల్పి స్వర్గీయ నల్ల పరంధాములు స్ఫూర్తితో ఈ వినూత్న చీరను రూపొందించినట్లు విజయ్కుమార్ తెలిపారు. వారం రోజుల పాటు నిరంతరం శ్రమించి మగ్గంపై ఈ అద్భుత కళాఖండాన్ని రూపొందించినట్లు చెప్పారు. ఐదున్నర మీటర్ల పొడవు, ...మిగతా 2లో

# యువతను రెచ్చగొట్టడం తగదు

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ విమర్శ



విజయవాడ తూర్పు, జూన్ 16(మనం న్యూస్): కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ తెలిపారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.దేశ యువత సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించాల్సిన ప్రతిపక్ష నాయకుడు, విద్యార్థులను ...మిగతా 2లో

# హర్మూజ్లో టోల్ ఉండదు కానీ.. ఇరాన్ మెలిక

2



# ఇరాన్ యురేనియంపై అమెరికా నిఘా..!

అణ్వాయుధాలు విడిచిపెట్టాలి

ఇరాన్ కట్టుబడి ఉంటుందా

అధికారులు అనుమానాలు



2

# మోడీ.. ట్రంప్‌తో కరచాలనం



పారిస్, జూన్ 16: ఫ్రాన్స్ వేదికగా జీ7 సదస్సు ప్రారంభమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ కరచాలనం చేశారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ ప్రత్యక్షంగా పలకరించుకోవడం ఇదే మొదటిసారి. సదస్సులో ఇద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. ఈ నెల 17న ఇరు దేశాధినేతలు సమావేశం కానున్నారు. అంతకుముందు జీ7 సదస్సు వేదిక వద్ద మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ స్వాగతం పలికారు.

# నేను లేకుంటే ఇజ్రాయెల్ లేదు

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్



పారిస్, జూన్ 16: ఇజ్రాయెల్ భద్రతకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జోక్యం చేసుకోకుంటే ఇజ్రాయెల్ ఎప్పుడో నాశనమయ్యేదని అన్నారు. లెబనాన్ విషయంలో ఆ దేశం అనుసరిస్తున్న తీరుతో సంతోషంగా లేనని చెప్పారు. జీ-7 సదస్సులో పాల్గొనేందుకు ఫ్రాన్స్ వచ్చిన ట్రంప్.. ఖతార్ ఎమిర్‌తో సమావేశం సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లెబనాన్ అంశంలో నెతన్యాహు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "బీబీ (నెతన్యాహు)తో నాకు మంచి అనుబంధం ఉంది. లెబనాన్ ...మిగతా 2లో

# ట్రంప్‌తో కొన్నిసార్లు విభేదాలు


నెతన్యాహు కీలక వ్యాఖ్యలు



2


# నీట్ రీటెస్ట్.. టెలిగ్రామ్ యాప్‌ను బ్లాక్ చేసిన కేంద్రం

## వాట్సప్‌ను ఎందుకు వదిలేసింది..?




2

# విదేశీ పర్యటనల్లో.. మోడీ సెంచరీ



2

## ప్రజా భద్రతలో ఏపీ..
# విశిష్ట పురోగతి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాలకు పరిమితమైన వ్యవస్థలను ప్రజా సేవా దృక్పథంతో పునర్నిర్మిస్తూ, ప్రజలకు జవాబుదారీగా పనిచేసే పరిపాలనా వ్యవస్థను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం అధికార ప్రదర్శన కాదని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే బాధ్యతగా ప్రభుత్వం విశ్వసిస్తోందని ఆమె తెలిపారు.

ప్రజల భాగస్వామ్యం, పోలీసు-ప్రజల సమన్వయం, సాంకేతికత వినియోగం, పారదర్శక పరిపాలన, వేగవంతమైన స్పందన, చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ను దేశంలోనే అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నిరోధించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల భద్రత, మహిళల గౌరవం, యువత భవిష్యత్తు, సమాజ శాంతి కోసం రాజీపడకుండా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అని మంత్రి స్పష్టం చేశారు.

## మైనారిటీల అభివృద్ధికి రూ.40 కోట్ల అదనపు నిధుల విడుదల స్వాగతార్హం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని, ఆయన తీసుకుంటున్న సామాజిక సాధికారత చర్యలు మైనారిటీ వర్గాల్లో కొత్త విశ్వాసాన్ని నింపుతున్నాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మైనారిటీ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మైనారిటీల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సమర్థ అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ అదనపు నిధుల ద్వారా మైనారిటీ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం అవుతుందని అబ్దుల్ అజీజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత ఫలితాలను ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆక్వా రంగానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

రూ.2కే యూనిట్ విద్యుత్ అని ప్రకటన జీఓ జారీ చేసినా అమలు చేయని నాటి సీఎం చంద్రబాబు :చంద్రబాబు తీరును ఎండగట్టారు. వారం క్రితం జీఓ ఆర్టీ:169 జారీ చేసిన కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కట్ చేసే కుట్ర చేస్తోందని జగన్ ఆరోపించారు.

2019కు ముందు ఆక్వా సీడ్, ఫీడ్ కంపెనీలన్నీ ఒకే వర్గానివి అవన్నీ చంద్రబాబు సానుభూతిపరులవే. వారంతా ఒక సిండికేట్ సీడ్, ఫీడ్ రేట్. రైతులు సాగు చేసే రొయ్య రేట్ కూడా వారే డిసైడ్ చేస్తారని ఆరోపించారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో రక్షణ కవచంలా 'అప్సడా' ఉండేదని,ఇప్పుడు 'అప్సడా'ను నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం అప్సడా ఆమోదం, అనుమతి లేకుండా ఫీడ్ ధరల పెంపువనామీ ఫ్పీ కేజీకి రూ.10. టైగ్ర కేజీకి రూ.12 వడ్డనమరి ఇప్పుడు ఏ ట్యాక్స్ పడింది? సీబీఎన్ ట్యాక్సా? లోకేష్ ట్యాక్సా?వెంటనే పెంచిన ధరలు రోల్ బ్యాక్ చేయాలి? అని తేల్చి చెప్పారు.నాడు ఆక్వా కోసం తీర ప్రాంతాల్లో 35 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ ఆర్బీకేల్లో 782 మంది ఫిషరీస్ అసిస్టెంట్ల నియామకం వారి ద్వారా మత్స్యకారులకు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ పంట సాగు వేళ తగిన సూచనలు, సలహాలు వీటన్నింటి ఫలితంగా స్కోచ్ అవార్డు. బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డ్ రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల్లో దేశంలోనే ఏపీ నెంబర్ వన్

చంద్రబాబు హయాంలో కంటే గణనీయంగా ఉత్పత్తి పెరుగుదలను గణాంకాలత సహా వివరించారు. దారుణంగా పెరిగిన ఆక్వా ఫీడ్ ధరలను ఈనెలాఖరులోగా తగ్గించాలని, లేని పక్షంలో వచ్చే నెల 1 లేదా 2వ తేదీన రైతులతో కలిసి ఆందోళన చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశం లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్సీపీ కోఆర్డినేటర్ వడ్డి రఘురాంనాయుడు, పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజుతో పాటు, ఏపీ ప్రాన్ ఫెడరేషన్ ప్రతినిధులు ఐపీఆర్ మోహన్రాజు, దుగ్గినేని గోపినాథ్, జి.రాజ్కుమార్, నడింపల్లి సూర్యనారాయణరాజు, ఆర్.వెంకటరాజు, జి.ధర్మరాజు, కె.శ్రీనాథ్రెడ్డి, మేకా వెంకటేశ్వరరావు, కె.సుబ్బారెడ్డి, రమేష్రెడ్డి, సీహెచ్ కుమార దత్తాత్రేయవర్మ, జి.నారాయణమూర్తి, కె.నరసింహారావు, గుంటూరి పెద్దిరాజు, ఎ.చల్లారావు, బొక్కా రాధాకృష్ణతో పాటు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## యువతను రెచ్చగొట్టడం తగదు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమాల పేరుతో వీధుల్లోకి రావాలని పిలుపునివ్వడం దురదృష్టకరమని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేయడం ఒకటైతే, రాజకీయ ప్రయోజనాల కోసం వారి భావోద్వేగాలను రెచ్చగొట్టడం మరో విషయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పారదర్శకత, జవాబుదారీతనం, యువత సాధికారతకు కట్టుబడి ఉందని మాధవ్ తెలిపారు. పరీక్షల నిర్వహణ, నియామక ప్రక్రియల్లో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

దేశ యువతకు ఆశలు, అవకాశాలు కల్పించడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూస్తూ యువతలో నిరాశ, అనుమానాలు పెంచేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ముందుకు సాగాలని, రాజకీయ ప్రేరేపణలకు లోనుకావద్దని పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధి, యువత పురోగతి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన సమయంలో విభజనాత్మక వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని మాధవ్ అన్నారు.

# సీఎం చంద్రబాబు సింగపూర్ టూర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రదర్శించారు. అమరావతి మాస్టర్ ప్లాన్ను గతంలో రూపొందించిన ప్రముఖ సంస్థ సుర్బానా జురాంగ్ ప్రతినిధులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజధాని నగరంలో మౌలిక వసతుల కల్పన, రాబోయే ప్రాజెక్టుల వేగవంతంపై చర్చించారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల తయారీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్కు ఉన్న అనుకూలతలు, మానవ వనరులను వివరిస్తూ గ్లోబల్ ఇన్వెస్టర్లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.సీఐఐ బిజినెస్ రోడ్షో: కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ పార్ట్నర్షిప్ సమిట్-2026 ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ రోడ్షోలో పాల్గొని పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి చర్చలు జరిపారు.

కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఇదే వేదికపై సింగపూర్లో డిగ్రీస్ కాన్ని ఆవిష్కరించారు. తొలిరోజు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్తో విజయవంతమైన సమావేశం ముగించుకున్న అనంతరం, రెండవ రోజు చంద్రబాబు పర్యటన మరింత వేగం పుంజుకుంది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సింగపూర్ కంపెనీలకు ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. ఏపీ యువత అంతర్జాతీయ సాంకేతిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగి ఉన్నారని సీఎం స్పష్టం చేశారు.రాష్ట్రంలో అమలవుతున్న 'వన్ ఫ్యామిలీ, వన్ ఆంత్రప్రెన్యూర్' విధానాన్ని ప్రస్తావిస్తూ, ఐటీ, గ్రీన్ హైడ్రోజన్, ఆక్వాకల్చర్ రంగాలలో భాగస్వామ్యానికి ఆహ్వానించారు. సింగపూర్ ప్రభుత్వం చంద్రబాబు పర్యటనకు అత్యున్నత స్థాయి ప్రోటోకాల్ మరియు పోలీస్ ఎస్కార్ట్ కల్పించి ప్రత్యేకంగా గౌరవించింది.ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా గూగుల్ క్లౌడ్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ కరణ్ బజ్వా, యూఎన్ హ్యాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనక్లాడియా వంటి గ్లోబల్ లీడర్లతో జరిపిన చర్చలు రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడంలో కీలక మైలురాయిగా నిలవనున్నాయి. రెండు రోజుల పర్యటనను విజయవంతంగా ముగించుకుని ముఖ్యమంత్రి మంగళవారం రాత్రి తిరిగి స్వదేశానికి చేరుతున్నారు.

# రైతు సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం

**(అమరావతి, జూన్ 16,మనం ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రైతు కుటుంబాల ఆర్థిక భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యల విషయంలో వైసీపీ సానుకూల పత్రికలో పనిగట్టుకుని అబద్ధాలను ప్రచురిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 540 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్న ప్రచారం నిజం కాదని తెలిపారు. త్రిసభ్య కమిటీ విచారణ అనంతరం గత రెండేళ్ల కాలంలో 148 కేసులు మాత్రమే రైతు ఆత్మహత్యలుగా నిర్ధారణ అయినట్లు వెల్లడించారు. వ్యవసాయ కారణాల వల్ల బలవన్మరణానికి పాల్పడిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.7 లక్షల ఎక్స్గ్రేషియా అందజేస్తోందని తెలిపారు. ఇప్పటికే 148 కేసుల్లో 112 మంది రైతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా మంజూరు చేసేందుకు బిల్లులు సమర్పించామని, మిగిలిన కేసులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో మరణించిన 81 మంది రైతులకు పరిహారం నగదు ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం వచ్చినాక 5.67 కోట్ల నగదును సంబంధిత రైతుల కుటుంబాలకు చెల్లించామని మంత్రి తెలిపారు. రైతుల ఆర్థిక భద్రత కోసం కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి అర్హత రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6,000 అందజేస్తోందని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని 46.86 లక్షల రైతు కుటుంబాలకు మూడు విడతలుగా మొత్తం రూ.8,985.41 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2,425.23 కోట్లు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చెల్లించాల్సిన ధాన్యం సేకరణ బకాయిలు పెండింగ్లో ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,674.47 కోట్ల పాత బకాయిలను పూర్తిగా చెల్లించి రైతులకు అండగా నిలిచిందని మంత్రి వెల్లడించారు. రైతు శ్రమ దోపిడీకి గురికాకుండా, ఆయన శ్రమ సంపదగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదన్న ఉద్దేశంతో ధరల స్థిరీకరణ నిధి ద్వారా విస్తృత సహాయం అందించామని తెలిపారు. గత బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించినప్పటికీ, రైతుల ప్రయోజనాల కోసం దాదాపు రెట్టింపు స్థాయిలో రూ.588 కోట్లు ఖర్చు చేసి లక్ష మంది రైతులను ఆదుకున్నామని వివరించారు. తోతాపురి మామిడి రైతులకు రూ.190 కోట్లు, కడప, కర్నూలు ఉల్లి రైతులకు కొనుగోలు చర్యల కోసం రూ.17.56 కోట్లు, ఉల్లి పంట నష్టపరిహారం కింద హెక్టారుకు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంచి రూ.128.33 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా పొగాకు రైతులకు రూ.240 కోట్లు, కోకో రైతులకు రూ.12 కోట్లు చెల్లించి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.500 కోట్లు ప్రతిపాదించామని, అవసరమైతే రైతుల కోసం అదనపు నిధులు కూడా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా రాష్ట్రంలోని 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రోజుకు 9 గంటలపాటు నిరంతర పగటి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంపై రూ.13,241.17 కోట్ల సబ్సిడీ వ్యయం జరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 68,988 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

## వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

కంటే ఎక్కువ కాలం ప్రధానిగా ఉండటం కంటే, దేశానికి చేసిన సేవలు మరియు తీసుకువచ్చిన మార్పులే గొప్పవని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశం స్వావలంబన దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రపంచంలోనే అతి తక్కువ డేటా ధరలు కలిగిన దేశంగా భారత్ నిలిచిందని, డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచానికి ఆదర్శంగా మారిందన్నారు. రక్షణ రంగంలో భారత్ రూ.38 వేల కోట్లకు పైగా డిఫెన్స్ ఎక్విప్మెంట్ ఎగుమతులు చేస్తోందని వివరించారు.

ప్రధానమంత్రి మోదీకి 32 దేశాలు అత్యున్నత పౌర పురస్కారాలు అందించగా, 19 దేశాల పార్లమెంట్లలో ప్రసంగించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఇది భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న గౌరవానికి నిదర్శనమన్నారు. మోదీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్కు అపూర్వ సహకారం: పీవీఎన్ మాధవ్ సమావేశంలో ఏపీ బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ఆయనకు ఉన్న అవగాహన, అనుభవం విశేషమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విశేష సహకారం అందించిందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం, బందరు పోర్టు, జాతీయ రహదారులు, అంతర్జాతీయ విమానాశ్రయాల అభివృద్ధి, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్, దుర్గగుడి ఫ్లైఓవర్, వెస్ట్ బైపాస్ వంటి కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇచ్చిందన్నారు.

రాష్ట్రంలో ఎయిమ్స్, 11 ఈఎస్ఐ ఆసుపత్రులు, 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవడం, కోట్లాది జనధన్ ఖాతాల ప్రారంభం, ఆధార్-మొబైల్ అనుసంధానం ద్వారా పారదర్శక సంక్షేమ వ్యవస్థ ఏర్పాటు చేయడం మోదీ ప్రభుత్వ విశిష్ట విజయాలని పేర్కొన్నారు.

అంతర్జాతీయ సంక్షోభాల సమయంలో భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో ప్రధానమంత్రి మోదీ చూపిన నాయకత్వం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుందని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' స్ఫూర్తితో దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.

**సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్, నాగోతు రమేష్ నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి, రాష్ట్ర మీడియా ఇన్చార్జ్ కిలారు దిలీప్, రోటరీ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్తలు జి.వి. రామారావు, నాగ వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేను లేకుంటే ఇజ్రాయెల్ లేదు

(మొదటి పేజీ తరువాయి)

విషయానికొస్తే ఆయన బాధ్యతగా ఉండాలి. ఆ దేశం ఒకప్పుడు గొప్ప దేశంగా ఉండేది. ప్రొఫెసర్లు, వైద్యులు, లాయర్లు ఉండే దేశం. ఇప్పుడు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. లెబనాన్, హెజ్బొల్లా విషయంలో ఇజ్రాయెల్ అనుసరిస్తున్న వైఖరి నాకు నచ్చలేదు. ఇప్పటికే ఆ ఒప్పందం పూర్తి కావాల్సింది. కానీ, అంతులేకుండా సాగుతూనే ఉంది'' అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

ఇరాన్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో 42వేల మంది ప్రాణాలు కోల్పోయారని ట్రంప్ పేర్కొన్నారు. గతవారం ఇరాన్పై జరిపిన దాడులను ప్రస్తావించిన ట్రంప్.. మరో మార్గం లేకనే దాడులు చేయాల్సి వచ్చిందన్నారు. తాజా ఒప్పందం న్యాయమైందని అభివర్ణించారు. అయితే, ఒప్పందంలో భాగంగా ఇరాన్లో అమెరికా పెట్టుబడులు పెట్టనుందని వస్తోన్న వార్తలను తోసిపుచ్చారు. మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం పశ్చిమాసియాలో సానుకూల వాతావరణానికి మార్గం సుగమం చేస్తుందని ఖతార్ ఎమిర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ట్రంప్తో కొన్నిసార్లు విభేదాలు

**వాషింగ్టన్, జూన్ 16:** అమెరికా- ఇరాన్ మధ్య శాంతిఒప్పందం కుదిరిన నేపథ్యంలో.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో తనకు కొన్నిసార్లు విభేదాలు వస్తుంటాయని అంగీకరించారు. ఓ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందానికి సంబంధించి ఎదురైన ప్రశ్నకు నెతన్యాహు బదులిస్తూ.. 'నాకు, ట్రంప్నకు మధ్య కొన్నిసార్లు విభేదాలు వస్తుంటాయి. అమెరికాతో సంబంధాల విషయంలో ఇజ్రాయెల్ తన సొంత ప్రయోజనాలకే కట్టుబడి ఉంది. ఇరాన్తో శాంతి ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకున్నారు. అది ఆయన నిర్ణయం.తాను అధికారంలో ఉన్నంత కాలం అది జరుగుతుందన్నారు. శాంతిఒప్పందం ఉన్నా.. లేకున్నా ఇరాన్ వద్ద అణ్వాయుధాలు మాత్రం ఉండవని పేర్కొన్నారు. దాని సైనికులకు, వ్యూహాత్మక మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఈ నష్టం విలువ వందల బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఘర్షణ ఇంకా ముగియలేదంటూ నెతన్యాహు హెచ్చరికలు చేశారు. ఇరాన్ దాని మిత్రదేశాల నుంచి ఎదురయ్యే ముప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూనే ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ రక్షణ వ్యయానికి అదనంగా 350 బిలియన్ షెకెళ్లను (ఇజ్రాయెల్ కరెన్సీ) కేటాయిస్తున్నట్లు నెతన్యాహు ప్రకటించారు.

## అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరను దుర్గమ్మకు సమర్పించిన చేనేత కళాకారుడు

(మొదటి పేజీ తరువాయి)

48 అంగుళాల వెడల్పు కలిగిన ఈ పట్టుచీర బరువు కేవలం 200 గ్రాములు మాత్రమే కావడం విశేషం. సాంప్రదాయ ఇక్కత్ డిజైన్తో రూపొందించిన ఈ చీరను మడతపెడితే చిన్న అగ్గిపెట్టెలో సైతం ఇమిడిపోతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విజయ్కుమార్ మాట్లాడుతూ, తాను రూపొందించిన ప్రతి వినూత్న చేనేత సృష్టికి కనకదుర్గమ్మ ఆశీస్సులు లభించాయని, అదే విశ్వాసంతో ఈ ప్రత్యేక పట్టుచీరను అమ్మవారికి సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో 'ఆపరేషన్ సింధు' పేరుతో రూపొందించిన ప్రత్యేక శాలువాను ప్రధాని నరేంద్ర మోదీకి అందజేసి ప్రశంసలు పొందినట్లు గుర్తుచేశారు.పట్టుచీరను పరిశీలించిన ఆలయ ఈవో శీనానాయక్ చేనేత కళాకారుడి ప్రతిభను అభినందించారు. సంప్రదాయ చేనేత కళలను పరిరక్షించేందుకు, ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇరాన్ యురేనియంపై అమెరికా నిఘా

**వాషింగ్టన్, జూన్ 16:** అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో సంక్షోభానికి బ్రేక్ పడింది. అయితే, ఈ ఒప్పందం ట్రంప్ యంత్రాంగంలో విభేదాలను బయటపెట్టింది. అణ్వాయుధాలు విడిచిపెట్టాలన్న నిర్ణయానికి ఇరాన్ కట్టుబడి ఉంటుందా అనే విషయంపై కొందరు సీనియర్ అధికారులు అనుమానాలు వ్యక్తంచేసినట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి.

ఒప్పందం తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో.. ఇరాన్ ఉద్దేశాలపై నిఘా వర్గాల అంచనాలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్క్లిఫ్ ట్రంప్తో సహా ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఒప్పందం నేపథ్యంలో శుద్ధి చేసిన యురేనియం విషయంలో ఇరాన్ అధికారుల మధ్య చర్చలకు.. వారు మధ్యవర్తులకు చేరవేస్తున్న సమాచారానికి ఎక్కడా పొంతన లేదని తెలుస్తోందన్నారు. అమెరికా డిమాండ్ చేస్తున్నట్లు అణ్వాయుధాలు విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని నిఘా వర్గాలు సూచిస్తున్నాయని తెలిపారు. రాట్క్లిఫ్తోపాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్లు కూడా అంతర్గత చర్చల్లో ఇదే ఆందోళనను వ్యక్తంచేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్లు మాత్రం ఒప్పందానికి తమ మద్దతు తెలిపారు. కాగా, వైట్హౌస్ అధికారి ఒకరు ఈ వార్తలను ఖండించారు. శాంతి ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ భిన్నాభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగిఉండకూడదని, శుద్ధి చేసిన యురేనియంను వారి వద్ద ఉంచుకోకూడదు అన్న కీలక షరతులతో ఈ ఒప్పందం చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ విషయంపై సీఐఏ, విదేశాంగ శాఖ స్పందించేందుకు నిరాకరించాయి.

## హర్మూజ్లో టోల్ ఉండదు కానీ.. ఇరాన్ మెలిక

**టెహ్రాన్, జూన్ 16:** హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ మెలిక పెట్టింది. టోల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా కొంత సర్వీస్ ఛార్జీగా వసూలుచేస్తామని ఇరాన్ చెప్తోంది. ఈ ఛార్జీల విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బకేయి మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

'నౌకలు హర్మూజ్లో ప్రయాణిస్తున్నందుకు ట్రాన్సిట్ టోల్ వసూలు చేయబోం. ఇదే విషయాన్ని ఎప్పటినుంచో చెప్తున్నాం. అయితే నావిగేషన్ సర్వీసులు, పర్యావరణ పరిరక్షణ, నౌకలకు బీమా, ఇతర సముద్రయాన సర్వీసులకు మాత్రం ఛార్జీలు వసూలు చేస్తాం' అని వెల్లడించారు. అలాగే యుద్ధం ముగించేందుకు ఒక ఒప్పందానికి వచ్చినప్పటికీ.. అమెరికాను విశ్వసించలేమని పేర్కొన్నారు. గత అనుభవాలే తమ అభిప్రాయానికి కారణమని తెలిపారు.అదే సమయంలో అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైన సూయిజ్, పనామా కాలువల విషయంలో ఈజిప్ట్, పనామా దేశాలు కొంత రుసుము వసూలు చేయడానికి అనుమతి ఉంది. సూయిజ్కు ఈజిప్ట్ కొంత భూమి ఇవ్వడం వల్లే ఆ అనుమతి లభించింది. కాగా.. సుంకాలు విధిస్తే హర్మూజ్లో యుద్ధానికి ముందున్న స్థితి ఎప్పటికీ తిరిగి రాకపోవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## నీట్ రీటెస్ట్.. టెలిగ్రామ్ యాప్ను బ్లాక్ చేసిన కేంద్రం

**ఢిల్లీ, జూన్ 16:** నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. రీ ఎగ్జామ్ విషయంలో కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈనేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ను కేంద్రం బ్లాక్ చేసింది. నీట్ రీటెస్ట్ జూన్ 21న నిర్వహిస్తుండగా జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సిఫార్సుల మేరకు ఈ తాత్కాలిక ఆంక్షలు విధించింది.అలాగే జూన్ 30 వరకు మెసేజ్ ఎడిటింగ్ ఫీచర్ను భారత్లో డిసేబుల్ చేయాలని టెలిగ్రామ్ను ఆదేశించింది. టైమ్స్టాంప్ను అలాగే ఉంచుతూ గతంలో పోస్ట్ చేసిన మెసేజ్లను సవరించడంతో పాటు, పేపర్ లీక్ సాక్ష్యాలను, నిందితులను తారుమారు చేసేందుకు ఈ ఫీచర్ను ఉపయోగిస్తున్నట్లు ఎన్టీఏ గుర్తించింది. తమకు ప్రశ్నపత్రం యాక్సెస్ ఉందని మోసపూరిత ప్రచారం చేస్తోన్న అనేక ఛానళ్లు, గ్రూప్లు, బాట్లను అధికారులు ఇప్పటికే తొలగించారు.

**టెలిగ్రామ్ బ్లాక్ చేసిన కేంద్రం.. వాట్సప్ను ఎందుకు వదిలేసింది..?**

దేశవ్యాప్తంగా నీట్ రీటెస్ట్ గురించే చర్చ జరుగుతోంది. ఈసారి పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్టీఏ సిఫార్సులకు మేరకు మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ను బ్లాక్ చేశారు.టెలిగ్రామ్ను బ్లాక్ చేసినప్పుడు వాట్సప్పై ఎందుకు ఆంక్షలు పెట్టడం లేదని..? రెండూ ప్రముఖ మెసేజింగ్ యాప్ ప్లే, రెండింటి పనితీరు దాదాపు ఒకేలా ఉన్నప్పుడు వాట్సప్పై కేంద్రం ఎందుకు కొరడా ఝుళిపించలేదనే సందేహం తలెత్తుంది.

# వెన్నుపోటు రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

**పుట్టపర్తి, జూన్ 16 మనం న్యూస్:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి చరిత్రలో అతిపెద్ద వెన్నుపోటుదారుడిగా నిలిచిపోయారని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర స్థాయిలో విమర్శించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా పరుగులు పెడుతున్నాయని, ప్రజల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వమే భరోసా కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు.పుట్టపర్తిలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని ఆమె కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందన్నారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్కు రావడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తల్లికి వందనం, దీపం-2, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు.

ఈ సందర్భంగా మాజీ సీఎం జగ్న తీవ్ర విమర్శలు చేసిన మంత్రి సవిత, 2019 ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను ఆయన అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అమ్మఒడి, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు దూరమని పేర్కొన్న ఆమె, ఏ శాఖపైనా, ఏ నియోజకవర్గంలోనైనా జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని జగన్కు సవాల్ విసిరారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన పనులను, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజల ముందుంచి చర్చించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పనితీరుపై స్పందిస్తూ, 2014-19 మధ్య నారా లోకేశ్ మంత్రిగా ఉన్న సమయంలో గ్రామాల్లో భారీ ఎత్తున రహదారుల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు.


అయితే వైసీపీ పాలనలో గ్రామీణ రహదారులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమిలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు.

## విదేశీ పర్యటనల్లో.. మోడీ సెంచరీ

**ఢిల్లీ, జూన్ 16:** 12 సంవత్సరాలు ఏకబిగిన ఎన్నికైన ప్రధానిగా దేశానికి సేవలందించి రికార్డు సృష్టించిన నరేంద్ర మోదీ తాజాగా మరో రికార్డును సొంతం చేసుకున్నారు. పదవి చేపట్టిన నాటి నుంచీ ఇప్పటి వరకూ ఆయన 100 విదేశీ పర్యటనలు పూర్తి చేశారు. తాజాగా వారం రోజుల యూరప్ పర్యటనతో ఆయన ఈ రికార్డును సృష్టించారు. ప్రధానమంత్రిగా మోదీ తొలి అధికారిక పర్యటన భూటాన్లో సాగిందని పీఎం కార్యాలయ వెబ్సైట్ వెల్లడించింది. 2014 జూన్ 15 నుంచి 16 వరకు ఆయన భూటాన్లో పర్యటించారు. భారత ప్రధాని హోదాలో మోదీ ఇప్పటివరకూ 78 దేశాలు సందర్శించారు. 2014లో మొదటిదఫా ఎన్నికైనప్పుడు 49సార్లు, రెండో దఫాలో 27 విదేశీ పర్యటనలు చేశారు. జీ-7 సదస్సులో పాల్గొని ఈనెల 18న ఆయన తిరిగి భారత్కు చేరుకుంటారు... దీంతో మూడోదఫాలో 24వ పర్యటన పూర్తవుతుంది.

# శ్రీలక్ష్మీనారాయణ సన్నిధిలో వైభవంగా శ్రీ పెరియాళ్వార్ ఉత్సవాలు ప్రారంభం

**జూన్ 25న గరుడ-గజ వాహనాలపై స్వామివారు, పెరియాళ్వార్ దివ్య విహారం**



**తిరుపతి జూన్16 మనం న్యూస్:** తిరుపతిలోనిశ్రీగోవిందరాజస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో శ్రీ వైష్ణవ సంప్రదాయ మహామహుడు, శ్రీమహావిష్ణువు పరమభక్తుడు అయిన శ్రీ పెరియాళ్వార్ ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. ఈ ఉత్సవాలు జూన్ 25వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి.ఉత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీచిన్నజీయర్ స్వామి తమ శిష్యబృందంతో కలిసి శ్రీ పెరియాళ్వార్ సన్నిధిలో దివ్యప్రబంధ పాశురాలను భక్తిపూర్వకంగా నివేదించి ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లారు.శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని పొందిన మహాభాగవతుడు, శ్రీ ఆండాళ్ అమ్మవారి తండ్రి అయిన శ్రీ పెరియాళ్వార్ తులసీమాలలను స్వయంగా తయారు చేసి ప్రతిరోజూ స్వామివారికి సమర్పించేవారని, ఆయన రచించిన పాశురాలు నేటికీ వైష్ణవ సంప్రదాయానికి ఆధ్యాత్మిక మార్గదర్శకంగా నిలిచాయని అర్చకులు వివరించారు.ఉత్సవాల చివరి రోజైన జూన్ 25న ఉదయం శ్రీ పెరియాళ్వార్కు తిరుమంజనం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం శ్రీగోవింద రాజస్వామివారు గరుడవాహనంపై, శ్రీ పెరియాళ్వార్ గజవాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యమంగళ దర్శనం ప్రసాదించనున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, ఇతర అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలి



- **100 శాతం రుణ లక్ష్యాలను సాధించాలి**
- **జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు జూన్,16 మనం న్యూస్:** జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని ఈ దిశగా బ్యాంకర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోనే ప్రత్యేక సమావేశం మందిరములో డిసిసి, డిఎల్ఆర్ సి సమావేశం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంలో రైతులకు పంట పెట్టుబడిగా అవసరమైన పంట రుణాలు, షార్ట్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి టర్మ్ క్రాప్ బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, ఆర్థిక అభివృద్ధిలో బ్యాంకుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలని సూచించారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలన్నారు. పీఎం స్వనిధి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇలా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించినలక్ష్యాలనుపూర్తిచేయాలని సూచించారు. చిత్తూరు జిల్లా ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక డెయిరీ రంగాల పాత్ర కీలకమని, ఈ రంగాల్లో రుణాల పంపిణీని మరింత వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని డెయిరీలతో సమన్వయం చేసుకుని రైతులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని తెలిపారు. బ్యాంకు లింకేజీ పొందినటువంటి మహిళలకు ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పించాలి, బ్యాంకు లింకేజ్ 2026-27 ఈ ఆర్థిక సంవత్సరములకు సంబంధించినటువంటి 13444 స్వయం సహాయక సంఘాలకు 2066.45 కోట్లు మంజూరు చేయడానికి వివిధ బ్యాంకులు ఆమోదించడం గొప్ప శుభం పరిణామమని తెలిపారు,ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డియం) షేక్ ఇనూస్, ఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ మేనేజర్ హేమమాలతి, ఆర్ బిఐ ఎల్ బిఒ రోహిత్ అగర్వాల్, నాబార్డ్ డిడియం చంద్రశేఖర్, కెనరా బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ సుధర్షన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఎపిజిడి) ప్రాంతీయ మేనేజర్ వంశీతో పాటు జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రాంతీయ మేనేజర్లు పాల్గొన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఇతర ప్రభుత్వ శాఖల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**తిరుపతి రూరల్, జూన్ 16 మనం న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) పరిధిలోని తిరుచానూరు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులపై జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, టిటిడి సివి అండ్ ఎస్ ఓ మురళీకృష్ణ, టీటీడీ జేఈవో శరత్, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డిలతో కలసి కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుచానూరు ప్రాంతంలో మాస్టర్ ప్లాన్లో ప్రతిపాదించిన రహదారుల అభివృద్ధికి అవసరమైన అంచనాలను తక్షణమే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణకు అవసరమైన భూసేకరణ, టిడిఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. విస్తరణ సందర్భంగా సంబంధిత ఆస్తులు, గృహాల వివరాలను రెవెన్యూ శాఖ తుడా అధికారులు సమన్వయంతో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూసర్వే, హద్దుల నిర్ధారణ, ఆస్తుల వివరాల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తదుపరి చర్యలకు మార్గం సుగమం చేయాలని పేర్కొన్నారు. తిరుచానూరు ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ పనులను సంబంధిత అధికారులు అందరు కలసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసి, భక్తులు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శరదా దేవి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పి శ్రీనివాసరావు,డి పి ఓ సుశీలా దేవి, తుడా ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా అధికారులు, టి టి డి అధికారులు, జిల్లా అధికారులు తహసీల్దార్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి



- **జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, జూన్ 16 మనం న్యూస్:** రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడ్పాపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి ఎస్టేట్ అధికారి, ఎస్ ఈ ఇరిగేషన్ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ,రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, ఏపీఐఐసీ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం,ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వి సి ఐ సి రోడ్డు, ఏ పి ఐ ఐ సి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెకట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,తిరుపతి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికారడ్స్ అధికారి రాంప్రసాద్ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చైతన్య, శివప్రసాద్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఈనెల21 న ప్రశాంత వాతావరణంలో నీట్ 2026 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

- **పరీక్షలకు హాజరు కానున్న 1,111 మంది విద్యార్థులు**
- **డిఆర్ఓ కె.మోహన్ కుమార్,**



**చిత్తూరు, జూన్ 16 మనం న్యూస్:** ఈ నెల 21 న జరగనున్న నీట్ - 2026 ప్రవేశ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ నందు నీట్ - 2026 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న పరీక్షలు జిల్లా కేంద్రంలోని పివికేఎన్ డిగ్రీ కళాశాల నందు (463 మంది) మరియు సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల(264 మంది) లిటిల్ ఫ్లవర్, ఇంగ్లీష్ మీడియం స్కూల్ (384) మంది జూన్ 21 న ఆదివారం మధ్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.15 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ ల సహాయంతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షా సెంటర్లకు నిర్దేశించిన ప్రాంతం అవతల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండడానికి షామియానా, నీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా హాల్ లో సిసి కె మెరాలు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. మొబైలు ఫోన్ లను భద్రపరచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరఫున, పోలీస్ తరఫున ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఎస్ డి పి ఓ వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలను పోలీస్ లతో కూడిన ఎస్కార్ట్ తో పరీక్షా కేంద్రాలకు తరలించాలని, దీన్ని పూర్తి స్థాయిలో వీడియో గ్రఫీ, ఫోటోగ్రఫీ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశానికి టూ టౌన్ సిఐ నెట్టికంటయ్య, డిఈఓ వెంకటేశ్వర రావ్, చిత్తూరు అర్బన్ తహసీల్దార్ కులశేఖరన్, పోస్టల్, ఆర్ టి సి మొగిలీస్వర్, ఎన్ ఐ సి, కాలేజ్ మరియు స్కూల్ ప్రిన్సిపాల్స్, సి సెక్షన్ సూపరింటెండెంట్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి

- **శ్రీ సిటీ పోలీసుల అవగాహన కార్యక్రమాలు**

**శ్రీసిటి జూన్ 16 మనం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో 'మెగా గంజాయి టెస్టింగ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు ఇతర గుర్తించిన ప్రదేశాల్లో బయో-చెక్ కిట్ల ద్వారా గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.మంగళవారం శ్రీ సిటీ సబ్ డివిజన్ పరిధిలో, శ్రీ సిటీ డీఎస్పీ బి.వి. శ్రీనివాసులు పర్యవేక్షణలో, శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. సుధీర్ కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది వరదయ్యపాలెం మండల పరిధిలోని ఈ-ప్యాక్ హన్ టర్ డ్రగ్స్ కంపెనీ, కంపెనీ లలో సుమారు 152 మందికి బయో-చెక్ కిట్ల సహాయంతో పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి పరీక్షలు నిర్వహించారు.



# రెండు బస్సుల స్వాధీనం,



- **30 బస్సులపై కేసు నమోదు**
- **10 లక్షల రూపాయలు జరిమానా**

**తిరుపతి జూన్ 16మనం న్యూస్:** జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ క్యారేజీ మరియు ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలకత్తా నుండి బెంగళూరుకు ప్రయాణిస్తున్న ఒక కాంట్రాక్ట్ క్యారేజీ బస్సును తనిఖీ చేయగా, సంబంధిత వాహనం ఆల్ ఇండియా పర్మిట్ పన్ను చెల్లించకుండా నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో మోటారు వాహన తనిఖీ అధికారి మోహన్ కుమార్ వాహన తనిఖీ రసీదు నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనంపై పన్ను మరియు అపరాధ రుసుము కలిపి రూ.5,20,000/- చెల్లించవలసి ఉంది.అదేవిధంగా, మోటారు వాహన చట్టం సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించిన ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాలపై పలు కేసులు నమోదు చేయడం జరిగింది. మొత్తం 30 వాహనాలపై సుమారు రూ.5 లక్షల మేర అపరాధ రుసుము విధించారు.ఇక హైదరాబాదు నుండి తిరుపతికి ప్రయాణిస్తున్న ఒక ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనం నిర్దేశిత వేగ పరిమితిని మించి నడుపుతున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ కంట్రోల్ రూమ్ నిర్వహించిన సాంకేతిక పర్యవేక్షణలో గుర్తించారు. ఈ సమాచారంతో సంబంధిత వాహనాన్ని తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో అతివేగంగా వెళ్తున్న 10 వాహనాలపై కేసులు నమోదు చేశారని జిల్లా రవాణాశాఖ అధికారితెలియజేశారు. అదనంగా, వాహనంలో తప్పనిసరిగా అమర్చవలసిన జిపిఎస్ ట్రాకింగ్ పరికరాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసినట్లు గుర్తించారు. జిపిఎస్ పరికరాన్ని నిర్వీర్యం చేయడం మోటారు వాహన చట్టం కేంద్ర మోటారు వాహన నియమావళి ప్రకారం తీవ్రమైన ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. ఈ నేపథ్యంలో సంబంధిత వాహనంపై చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.ప్రయాణికుల భద్రతకు భంగం కలిగించే విధంగా వేగ పరిమితులను అతిక్రమించడం, పన్నులు చెల్లించకుండా వాహనాలు నడపడం, జిపిఎస్ పరికరాలను నిర్వీర్యం చేయడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, మోహన్ కుమార్, అతికా నాజ్, రమణ నాయక్ మరియు ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

# దామినేడు 22-ఏ భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి, జూన్ 16 మనం న్యూస్:** దామినేడు గ్రామంలో 22-ఏ జాబితాలో నమోదైన భూముల సమస్యను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దామినేడు గ్రామ సమస్య అనేక సంవత్సరాలుగా కొనసాగుతోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, భూ యజమానుల సహకారంతో శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.దామినేడు, శెట్టిపల్లి, శ్రీనివాసపురం, పద్మావతిపురం, అవిలాల, సాయినగర్, చైతన్యపురం తదితర ప్రాంతాల్లో భూ సంబంధిత సమస్యలను దశలవారీగా పరిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇటీవల శెట్టిపల్లి సమస్య పరిష్కారానికి చేపట్టిన చర్యల మాదిరిగానే దామినేడు సమస్య పరిష్కారానికి కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. దామినేడు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. దామినేడు ప్రాంతంలో సుమారు 262 ఎకరాల భూమికి సంబంధించిన అంశం ఉన్నప్పటికీ, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ పత్రాల ద్వారా భూములు కొనుగోలు చేసిన సుమారు 1,500 మంది భూ యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూముల విలువ, సమస్య సంక్లిష్టత దృష్ట్యా అత్యంత జాగ్రత్తగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ అంశం రెవెన్యూ శాఖకు కష్టం తో కూడుకున్నదే అయినప్పటికీ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులు కూడా ఈ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వెల్లడించారు. ప్రజలందరూ ఒకే అభిప్రాయంతో ముందుకు వచ్చి సహకరిస్తే నెలల వ్యవధిలో సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయగలమని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూ యజమానుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, స్పష్టమైన ఆదేశాలతో ముందుకు సాగుతామని తెలిపారు. సమావేశం సందర్భంగా దామినేడు ప్రాంత భూ యజమానుల సమస్యలను జిల్లా కలెక్టర్ కు వివరించగా భూ యజమానులు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టడమే లక్ష్యంగా 'జలధార



- **జిల్లాలో జలధార పనులు ఈనెల 25వ తేదీలోపు పనులు పూర్తి చేయాలి**
- **ఇప్పటివరకు 546 చెరువు పనులు పూర్తి చేశారు:**

**చిత్తూరు, జూన్ 16 మనం న్యూస్:** జిల్లాలో భూగర్భ జలాల పెంపులో భాగంగా చేపట్టిన జలధార పనులు ఈనెల 25వ తేదీ లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జలధార-నీటి భద్రత' కార్యక్రమాలపైజల వనరుల శాఖ, ఉపాధి హామీ నిధులతో జలధార పనులపై పనులపై మండలాల వారీగా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలదారుల పనులు నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు ఈ నెల 25 తేదీ లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు, జిల్లాలోని అన్ని చిన్న నీటిపారుదల చెరువులను పరిశీలించి, వాటికి నీరు అందించే ఫీడర్ కాలువల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు, ప్రతి ఫీడర్ ఛానల్ కి సంబంధించిన పనులను, ఎంపీడీవో, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉపాదా హామీ ఏపీఎక్షేత్రస్థాయిలో ధ్రువీకరించి నాకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆ సర్టిఫికెట్ నందు ఎలాంటి తప్పులు ఉన్న మీ పైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల మట్టం దాదాపు ఆరు మీటర్ల మేర పడిపోయిందని కలెక్టర్ వ్యక్తం చేశారు.నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పునరుద్ధరణకు దోహదపడే జలధార కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## ఒక తీపి.. ఒక చేదు

శీతాకాలంలోని సీతాఫలాల రుచి
వేసవి కాలంలోని మామిడి రసాల తీపి
ఈయేటి అకాల వర్షాలకు, వడగండ్ల వానలకు
క్రితమంత మధురంగా లేవు ప్రియా...
అయితేనేం... ఏ కాలానికి మారని
నీ అధర ఫలాల మధురం
నన్నేనాడు నిరుత్సాహ పడనివ్వలేదు తెలుసా...
రైతుల కన్నీళ్ల నడుమ

నీ అధర మాధుర్యాన్ని తాగడానికి
మనస్కరించడం లేదు తప్పా
ఏ కాలానికి మారని నీ పెదవుల తీపికి
కారణమేమా అనే ఆశ్చర్యం
నన్నెప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది

అకాల వర్షాలకు తడిసిన
పంటల ధర తగ్గింది
వడగండ్ల ధాటికి రాలిన
పండ్ల విలువ పడిపోయింది
ఇంతటి విపత్కాలంలో కూడా నా గుండె
జారకుండా నిలబెట్టిందేదో తెలుసా...
ఏ విపత్తు విష కాలంలోనూ
జారిపోని నీ ప్రేమ విలువ
నికురంగా సాగుతూ...
మాగుతుంటే హెచ్చుతున్న
ఈ ప్రేమ విలువను తలిసి
మురిసిపోలేని సందిగ్ధస్థితి నాది చెలీ..
రైతుల కన్నీళ్ల విలువ మీద ఏ విలువను
కొలవలేని అశక్త మనసునాది
మరి ఏం చేయను!?
అయినా... ఏయేటికాయేడు పెరుగుతున్న నీ
ప్రేమ విలువను
ఏడాదికేడాదికి మారుతున్న పంట ధరలను
పక్కపక్కనే రాసిపెట్టుకుంటున్న
కనీసం ఆ రెండు విలువలు
సరిసమానమయ్యిన్నాడైనా
మన ప్రేమ విలువను రైతు కాళ్ళకాడ పోసి
రైతు కష్టం విలువ ముందు
ఏ విలువ ఎక్కువ కాదని
అతని కాళ్లకు దండం పెట్టి
గుండెలకద్దుకుందాం
నీతో కలవాలనే నా ఒంటి తీపి బాధ ఎంతెక్కువైతే
మనసుకి అంతకు మించి హాయి కలిగేది ప్రియా...
ఈ తీపు నొప్పుల బాధ నుండి విముక్తి చేసే నీ
బాహువుల బంధనాల కిటుక్కీ
ఏ వైద్యవిద్య ప్రత్యామ్నాయం కాలేదన్న నిజం
తెలిసినప్పుడు
నింగిని నేలను ఏకంచేసే సంద్రం పొంగినట్టు
పొంగే గర్వాన్ని నేనిప్పుడు ప్రదర్శించలేను చెలీ...
యుద్ధాలు పొరలుపొరలుగా
పరుస్తున్న గాయాల భారం
నీతో కలవాలనే ఆలోచనలను ఆశలను దూరం
చేస్తున్నది ప్రియా...
కుటుంబాలను కోల్పోయిన పిల్లలు
పిల్లలను కోల్పోయిన కుటుంబాలు
దూరమైన ఆప్తులను , చెల్లాచెదురైన
హృదయాలను తలచి
ఎక్కెక్కి ఏడ్చేటి ఆ ఆక్రందనల నడుమ
అంత ప్రశాంతంగా నీతో
కలవడం నేను నేర్వని విద్య సఖీ
అయినా... ఈ తీపిబాధల మోస్తూ
హాయిగున్నట్టుగా తిరుగుతున్నదెందుకో తెలుసా...
లోకమంతా యుద్ధాలు ముగిసి
ఆక్రందనలు ఆగిన నాడు
నేల మీద మనుషులంతా విచ్చుకున్న
తెల్లగులాబీలోలే నవ్వుకుంటూ తిరిగిన్నాడు
నీ అధరాల మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ
నీ బాహువుల్లో బంధీ అయ్యి నా దేహపు
తీపిబాధల్ని విముక్తి చేసి
ఒక్కటైన మన దేహాలను శాంతి పతాకంగా
ఎగరవేద్దాం.. ప్రేమ విలువ శాంతి విలువతో
మాత్రమే సమానమవుతుందని
ప్రపంచానికి చాటాలనే ఆశ ప్రియా నాది
నీవు నా ఆశల బలమై తోడుంటావనే కోరికతో
కలలోను మెళకువలోను ఒకే తీరుగా నిను
కలవరించే నీ సఖుడు...!!

**- దిలీప్.వి**
8464030808

## ఇట్లిట్లా ఉంటే...

అక్కడ నీళ్ళల్లో
నేను కదలని రాయి వలె కూర్చుంటూ,
గడుస్తూన్న కాలం గురించి పట్టించుకోకుండా
ఏ బాదరబందీ లేకుండా
ఒంటరిగా సంతోషంగా ఉంటే...
కించిత్ జాగ్రత్తబరువు
నా మనసులో లేకుండా
నే నొక కుర్చీలో ఆసీనుడినై,
ఉత్తమమైన మార్గంగా
రోజు లోని ఒత్తిడికి దూరంగా
విరామంగా ఉంటుంటే...
చెట్టుకొమ్మ క్రింద నీడలో ప్రశాంతి కోసం
నేను సుఖంగా పడుకుని,
నా కోసమై తయారైన
సౌకర్యవంతమైన ఇంటిగూటిలో
నేను హాయిగా ఉంటే...
గాలిలో నేను స్వేచ్ఛగా ఊపిరి పీలుస్తూ,
చల్లనిగాలిలో నేను స్నానం చేస్తుంటే
ఆహా! అదెంత అందమైన రోజుగా
ఉంటుందో కదా...!!!

ఆంగ్లమూలం: 'జిమ్మీ ఓస్బోర్న్'
**స్వేచ్ఛాకవితానువాదం: 'రఘువర్మ',**
9290093933

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**ఈ పేపర్ కోసం**
**https://www.manamepaper.com/**
**వెబ్‌సైట్‌లో చూడండి**

**– ఎడిటర్**

# ఆరోగ్య సంరక్షణ 'ఆయుష్మాన్ భారత్'



ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం భారతదేశంలోనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గర్వంగా ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అత్యంత బలహీన వర్గాలకు అత్యున్నత నాణ్యత గల ఆరోగ్య సంరక్షణను అందిస్తున్న దేశంగా భారతదేశం గుర్తింపు పొందడం ప్రభుత్వానికి గర్వకారణమని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాలుగా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను మరింత సరసమైనదిగా, అందుబాటులోకి తీసుకురావడానికి భారతదేశం నిరంతరం కృషి చేస్తోంది.

ప్రధాని భారతీయ జన ఔషధి పరియోజన వంటి ప్రయత్నాల వల్ల మందులు, స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్లు వంటివి సరసమైన ధరలకు అందుబాటులోకి వచ్చాయని, ఇది లక్షలాది మందికి సహాయపడిందని ప్రధాని మోదీ ట్విట్టర్ పోస్ట్‌లో తెలిపారు. అదే సమయంలో మరిన్ని వైద్య కళాశాలలు, మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం వల్ల వైద్య విద్య కూడా ప్రజలకు మరింత అందుబాటులోకి వచ్చింది. ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడానికి, ఇప్పటివరకు సాధించిన ఈ పురోగతిని మరింత ముందుకు తీసుకువెళ్తాము అని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పౌర భాగస్వామ్య వేదిక అయిన 'మైగవ్ ఇండియా', ఆరోగ్య సంరక్షణ అందుబాటు అనేది ఒక దేశం చేయగల అత్యంత ముఖ్యమైన పెట్టుబడులలో ఒకటని తెలిపింది. గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎక్కువ మందికి, మరింత సమర్థంగా, సరసమైన ధరలకు చేరేలా చూడటానికి భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది. నేటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ పౌరులకు మరింత అందుబాటులో, స్థితిస్థాపకంగా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉందని ఆ వేదిక పేర్కొంది.

మరింత మంది వైద్యులు, మెరుగైన శిక్షణ, వైద్య విద్యకు విస్తృత ప్రాప్యతతోనే బలమైన ఆరోగ్య సంరక్షణా వ్యవస్థ ప్రారంభమవుతుందని మై గవర్నమెంట్ ఇండియా తెలిపింది. సంవత్సరాలుగా వైద్య వృత్తిలోకి ప్రవేశించాలనుకునే వారికి, గతంలో ఇలాంటి సంస్థలు లేని ప్రాంతాలతో సహా, తమ ఇంటికి సమీపంలోనే అవకాశాలు లభించాయి. దీని ఫలితంగా ఆరోగ్యకరమైన భారతదేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న నైపుణ్యం గల ఆరోగ్య సంరక్షణ నిపుణుల సంఖ్య పెరుగుతోంది. లక్షల కుటుంబాలకు, క్షయవ్యాధిపై పోరాటం ఇకపై రహస్యంగా జరగడం లేదు. ముందస్తుగా గుర్తించడం, విస్తృత స్క్రీనింగ్, మెరుగైన చికిత్స అందుబాటు, సమాజ భాగస్వామ్యం ద్వారా భారతదేశం క్షయవ్యాధి రహిత భవిష్యత్తు వైపు తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తోంది.




సమీకృత డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా నిలిచేందుకు 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్'రూపొందించబడింది. ఇది డిజిటల్ హైవేల ద్వారా ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థలోని వివిధ వాటాదారుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుంది. ఈ మిషన్ కింద అనేక కీలక భాగాలు అందుబాటులో ఉన్నాయి.

వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించడానికి అఆఏఅ నంబరు ఉపయోగపడుతుంది. దీని ద్వారా ఆరోగ్య రికార్డులను రోగి సమ్మతితో బహుళ వ్యవస్థలలో అనుసంధానించవచ్చు. అఆఏఅ నంబరును సృష్టించుకోవడం ద్వారా పౌరులు తమ ఆరోగ్య సమాచారాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన పర్సనల్ హెల్త్ రికార్డు మొబైల్ యాప్ ద్వారా వ్యక్తులు తమ రికార్డులను పూర్తి నియంత్రణలో ఉంచుకోవచ్చు.

ఇది ఆధునిక, సాంప్రదాయ వైద్య విధానాలలో ఆరోగ్య సేవలను అందించే మొత్తం వైద్య నిపుణుల సమగ్ర నమోదు. HPRలో నమోదు చేసుకోవడం వలన వారు భారతదేశ డిజిటల్ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థకు కనెక్ట్ కావచ్చు.

ఇది దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య సౌకర్యాలు (ఆసుపత్రులు, క్లినిక్లు, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు, ఫార్మసీలు మొదలైనవి) యొక్క సమగ్ర నమోదు. HFRలో నమోదు చేసుకోవడం వలన ఈ సౌకర్యాలు డిజిటల్ ఆరోగ్య వ్యవస్థలో భాగం కావచ్చు. ఏఐ వివిధ డిజిటల్ ఆరోగ్య సేవల కోసం ఒక ఓపెన్ ప్రోటోకాల్. ఇది రోగులు మరియు ఆరోగ్య సేవా ప్రదాతల మధ్య అపాయింట్‌మెంట్ బుకింగ్, టెలికన్సల్టేషన్, సేవల ఆవిష్కరణ వంటి సేవలను ప్రారంభిస్తుంది.

ఇది ఆరోగ్య బీమా క్లెయిమ్ ప్రాసెసింగ్‌లో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. NHCX హాకథాన్ 2026 ఇటీవల హైదరాబాద్‌లోని IITలో జరిగింది, ఇందులో డిజిటల్ హెల్త్ మరియు క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ భవిష్యత్తుపై చర్చలు జరిగాయి. మాన్యువల్ నుండి డిజిటల్-ఫర్స్ట్ విధానానికి మార్పు ద్వారా క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

జాతీయ ఆరోగ్య అథారిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఇప్పటివరకు 91.82 కోట్ల ABHA నంబర్లు సృష్టించబడ్డాయి. 102.62 కోట్ల ఆరోగ్య రికార్డులు ABHAతో లింక్ చేయబడ్డాయి. 5.26 లక్షల ఆరోగ్య సౌకర్యాలు, 9.13 లక్షల మంది ఆరోగ్య నిపుణులు నమోదు చేసుకున్నారు. ABHA యాప్ డౌన్‌లోడ్‌లు 3.08 కోట్లకు చేరుకున్నాయి. 2,549 యాక్టివ్ ఇంటిగ్రేటర్లు, 491 విజయవంతమైన ఇంటిగ్రేటర్లు ఉన్నారు.

డెవలపర్లు తమ సాఫ్ట్వేర్ సేవలను ABHA సేవలతో అనుసంధానించుకోవడానికి ABDM శాండ్‌బాక్స్ అందుబాటులో ఉంది. ఇందులో అఆఏఅ నంబరు సేవ APIలు, కన్సెంట్ మేనేజర్, గేట్‌వే, యాండ్రాయిడ్ కోసం PHR మొబైల్ అప్లికేషన్, హెల్త్ ఇన్ఫర్మేషన్ యూజర్ యాప్ వంటివి ఉన్నాయి. ఈ సౌకర్యాలు టెక్ కంపెనీలు తమ ఉత్పత్తులను డిజిటల్ హెల్త్ పర్యావరణ వ్యవస్థలోకి తీసుకురావడానికి దోహదపడతాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం ఆరోగ్య రంగంలో అపూర్వమైన పురోగతి సాధించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్, డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలు, సరసమైన మందులు, విస్తరిస్తున్న వైద్య విద్యా సదుపాయాలు - ఇవన్నీ ఆరోగ్యకరమైన భారతదేశం కోసం చేస్తున్న కృషికి నిదర్శనం. మెరుగైన నిఘా, బలమైన ఆరోగ్య సంరక్షణ పంపిణీ, నిరంతర ప్రజారోగ్య ప్రయత్నాలు వ్యాధుల భారాన్ని తగ్గించడానికి, నివారించగల వ్యాధులను నిర్మూలించే దిశగా దేశాన్ని నడిపిస్తున్నాయి. ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడానికి సాధించిన పురోగతిని మరింత ముందుకు తీసుకువెళ్తాము అన్న ప్రధాని మోదీ మాటలు భారత ఆరోగ్య రంగ భవిష్యత్తుపై విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి.

**- డాక్టర్ రవికుమార్ చెగొని**

# జెన్కో భవిష్యత్తు ప్రశ్నార్థకమా ?

తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి రంగంలో కీలక సంస్థగా ఉన్న TGGENCO యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించిన 255 కోట్ల విలువైన AHP (Ash Handling Plant), CHP (Coal Handling Plant) ఆపరేషన్ మెయింటెనెన్స్ టెండర్ తీవ్ర చర్చకు దారి తీసింది. మూడు సంవత్సరాల కాలానికి ప్రతిపాదించిన ఈ టెండర్ కేవలం మానవ వనరుల కొరతను భర్తీ చేసే చర్య మాత్రమే కాకుండా, సంస్థలోని కీలక ఇంజనీరింగ్ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నమనే అభిప్రాయం ఇంజనీరింగ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



AHP మరియు CHP అనేవి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో అంతర్భాగాలు. బొగ్గు బంకర్లకు చేరకపోతే విద్యుత్ ఉత్పత్తి ఆగిపోతుంది. బూడిదను తరలించకపోతే యూనిట్ల నిర్వహణ, పర్యావరణ అనుమతులు, ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింటాయి.

ఇలాంటి కీలక వ్యవస్థల నిర్వహణ, ఆపరేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్, CI,PLC, ట్రబుల్ షూటింగ్, బ్రేక్‌డౌన్ మెయింటెనెన్స్ వంటి బాధ్యతలను పూర్తిగా కాంట్రాక్టర్‌కు అప్పగించడం సంస్థ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని ఇంజనీర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

TGGENCO ఇంజనీర్లు ప్లాంట్‌ను కేవలం రోజువారీ ఆపరేషన్ కోణంలో కాకుండా, దీర్ఘకాలిక ఆస్తిగా చూస్తారు. వేల కోట్ల రూపాయల విలువైన యంత్రాల జీవితకాలం, విశ్వసనీయత, భవిష్యత్ పనితీరు, బలహీనతలు, మూల కారణాల విశ్లేషణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు.

అయితే కాంట్రాక్టర్ ప్రధాన లక్ష్యం కాంట్రాక్ట్ కాలంలో పనిని పూర్తి చేయడమే. యంత్రాల 20-30 సంవత్సరాల జీవితకాలం, భవిష్యత్ పనితీరు, మూల కారణాల నివారణ వంటి అంశాలపై అదే స్థాయి బాధ్యతాభావం ఉండకపోవచ్చని ఇంజనీర్లు పేర్కొంటున్నారు.

పరికరం చెడిపోతే దాని ప్రభావాన్ని దశాబ్దాల పాటు భరించేది జెన్కో. కానీ కాంట్రాక్టర్ బాధ్యత కాంట్రాక్ట్ ముగిసే వరకే ఉంటుంది అని పలువురు సీనియర్ ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం అప్క్, ఇప్కల నిర్వహణ ద్వారా అసిస్టెంట్ ఇంజనీర్లు, అడఉలు, ఉఉలు ప్రాక్టికల్ అనుభవాన్ని సంపాదిస్తున్నారు. కన్వేయర్లు, వ్యాగన్ టిప్లర్లు, క్రషర్లు, స్టాకర్ రిక్లైమర్లు, కఔఇ,ఇఖిలు, ఇన్స్ట్రుమెంటేషన్ వ్యవస్థలపై లోతైన అవగాహన పొందుతున్నారు. ఈ బాధ్యతలన్నీ కాంట్రాక్టర్‌కు వెళ్లిపోతే రాబోయే తరాల ఇంజనీర్లకు నేర్చుకునే అవకాశాలు తగ్గిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఫలితంగా TGGENCOలో సాంకేతిక నైపుణ్యం క్రమంగా తగ్గిపోవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం అసిస్టెంట్ ఇంజనీర్ నుండి AEE, EE, SE, CE స్థాయిలకు ఎదగడానికి అవసరమైన ఫీల్డ్ అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, ఆపరేషనల్ నాయకత్వం ఈ విభాగాల ద్వారా లభిస్తోంది.

AHP, CHP వంటి ప్రధాన విభాగాలు పూర్తిగా అవుట్‌సోర్స్ అయితే భవిష్యత్ ఇంజనీర్లు కేవలం కాంట్రాక్ట్ మానిటరింగ్ అధికారులుగా మారే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

TGGENCOలో ఇప్పటికే అనేక సంవత్సరాలుగా పెద్ద ఎత్తున నియామకాలు జరగలేదని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా అవుట్‌సోర్సింగ్‌ను ప్రోత్సహిస్తే భవిష్యత్లో కొత్త భర్తీల అవసరం లేదనే వాదన బలపడే అవకాశం ఉందని వారు అంటున్నారు.

ఇది యువ ఇంజనీర్ల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడమే కాకుండా, సంస్థలో శాశ్వత సాంకేతిక సిబ్బంది సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రమాదాన్ని కలిగిస్తుందని పేర్కొంటున్నారు.

మూడు సంవత్సరాలకు 255 కోట్ల వ్యయం అంటే సంవత్సరానికి సుమారు 85 కోట్ల ఖర్చు. ఇదే మొత్తాన్ని సిబ్బంది హేతుబద్ధీకరణ, ఖాళీల భర్తీ, ప్రమోషన్లు, సాంకేతిక శిక్షణలపై వినియోగిస్తే సంస్థకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా TGGEN-CO ఇప్పటికే మానవ వనరుల హేతుబద్ధీకరణపై కమిటీని నియమించిన నేపథ్యంలో, ఆ కమిటీ నివేదిక రాకముందే ఇంత భారీ అవుట్‌సోర్సింగ్ ఒప్పందం చేపట్టడం సరైనదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.


ఉద్యోగ సంఘాలు వ్యక్తం చేస్తున్న అత్యంత పెద్ద ఆందోళన ఏమిటంటే, ఇది కేవలం AHP, CHPలకే పరిమితం కాకపోవచ్చు. ఈరోజు బొగ్గు, బూడిద నిర్వహణను అవుట్‌సోర్స్ చేస్తే రేపు ప్లాంట్, వాటర్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, బాయిలర్ ఆక్సిలరీలు, టర్బన్ ఆక్సిలరీలు, చివరకు ఉత్పత్తి కార్యకలాపాలే ప్రైవేట్ సంస్థలకు వెళ్లే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రైవేటీకరణ ఒక్కరోజులో జరగదు. ముందుగా విభాగాల అవుట్‌సోర్సింగ్, తర్వాత కీలక కార్యకలాపాల బదిలీ, ఆపై సంస్థ అంతర్గత సామర్థ్యం క్షీణించడం ద్వారా క్రమంగా జరుగుతుందని ఉద్యోగ సంఘాల వాదన. YTPSలో మానవ వనరుల కొరత వాస్తవమే. అయితే దానికి పరిష్కారం అవుట్‌సోర్సింగ్ కాదని, హేతుబద్ధీకరణ, నియామకాలు, పెండింగ్ ప్రమోషన్లు, సాంకేతిక సిబ్బంది బలోపేతమేనని వారు చెబుతున్నారు. జెన్కో భవిష్యత్తు, ఇంజనీర్ల కెరీర్ పురోగతి, సంస్థ సాంకేతిక స్వావలంబన, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి భద్రత దృష్ట్యా AHP, CHP వంటి కీలక విభాగాలు TGGENCO ఇంజనీర్ల ఆధ్వర్యంలోనే కొనసాగాలని వారు డిమాండ్ చేస్తున్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించిన ఈ టెండర్ ఇప్పుడు కేవలం ఒక పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు. ఇది ఖీఎఉూఇ భవిష్యత్తు, ఇంజనీరింగ్ క్యాడర్ స్థిరత్వం, భవిష్యత్ నియామకాలు, ప్రమోషన్లు, సాంకేతిక స్వతంత్రత మరియు ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థల దిశను నిర్ణయించే కీలక అంశంగా మారింది.

**- గువ్వల పవన్ కుమార్**
ప్రసిడెంట్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్
తెలంగాణ

# ఆదర్శ సంపాదకులు 'ఖాసా'

గాంధేయవాదానికి, నీతి నియమాలకు నిలువెత్తు దర్పణంగా, బతికిన ప్రముఖ పత్రికా సంపాదకుడు ఖాసా సుబ్బారావు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో యాజ్ఞవల్క్య బ్రాహ్మణ (ప్రథమ శాఖ) సామాన్య మధ్యతరగతి కుటుంబంలో రామాబాయమ్మ, సుందర రామారావు దంపతులకు 1896, జనవరి 23న జన్మించారు. ఖాసా హైస్కూలు విద్య నెల్లూరులో పూర్తి చేసి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల నుండి ఫిలాసఫీ ప్రధాన విషయంగా డిగ్రీ పుచ్చుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు కాలేజీలో వీరికి గురువు. ఈయనపై డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభావం ఉంది. డిగ్రీ పూర్తి అయిన తరువాత న్యాయ శాస్త్రంలో పట్టా సంపాదించారు. కానీ కారణాంతరాల వల్ల న్యాయవాద వృత్తి చేపట్టలేదు. పూర్వీకులు మహారాష్ట్ర ప్రాంతం నుండి నెల్లూరుకు వలసవచ్చారు. భార్య భవానిబాయి, తల్లి రామాబాయమ్మలతో కలిసి నెల్లూరు జిల్లా పల్లిపాడులో గాంధీజీ ప్రారంభించిన పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నారు. చతుర్వేదుల వెంకటకృష్ణయ్య, దిగుమర్తి హనుమంతరావు, బుచ్చికృష్ణమ్మ, కొండిపర్తి పున్నయ్య తదితర ఆశ్రమవాసులతో కలిసి సత్యం, అహింస, బ్రహ్మచర్యం మొదలయిన 11 సూత్రాలను ఆచరిస్తూ, నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజమండ్రి వెళ్లి ఉపాధ్యాయ శిక్షణ పొందాడు. నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లా బోర్డు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిలో కొంతకాలం పనిచేశాడు. ఈ ఉద్యోగం అతనికి సంతృప్తిని ఇవ్వలేదు.

స్వాతంత్ర్యోద్యమ క్రమంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ సందర్భంలో ఖాసా సుబ్బారావు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, సత్యాగ్రహ లక్ష్యాలను ప్రజలకు వివరించడానికి అనేక చోట్ల విస్తృతంగా పర్యటించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఈయన 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1931లో మద్రాసు చైనా బజారులో విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు పోలీసు లాఠీ దెబ్బలు తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి మూర్ఛ పోయారు. ఈ సంఘటన బ్రిటీష్ పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించింది. ఆ సంఘటనపై విచారణ జరిపిన ఏక సభ్య కమిషన్ లార్డ్ లూథియన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాసా సుబ్బారావును పరామర్శించి లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించింది.



1942-44ల మధ్య ఈయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 20 నెలల కారాగార వాసం అనుభవించారు. మద్రాసు ప్రెసిడెన్సీలో నివసించే ఆంధ్రులు వివక్షకు గురయ్యే వారని టంగుటూరి ప్రకాశం భావించి మద్రాసాంధ్రులకు బాసటగా స్వరాజ్య పత్రికను స్థాపించి నడిపారు.

ఉపాధ్యాయ వృత్తి తర్వాత 1921లో ఖాసా సుబ్బారావు మద్రాసుకు వెళ్ళి, ఓసారి జాతీయ భావాల ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్రాసులోని స్వరాజ్య పత్రిక కార్యాలయానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు ఖాసా లోని దేశభక్తిని గమనించి తన బదులు స్వరాజ్య పత్రికలో సంపాదకీయం రాయడానికి సుబ్బారావును కోరారు. అది మొదలు సుబ్బారావు పత్రికా లోకంలో తన వైభవాన్ని విశేషంగా చాటు కున్నారు. భాష, భావ వ్యక్తీకరణ, స్పష్టత, నిర్భీతి లాంటి గుణాల వల్ల సుబ్బారావును పాఠక లోకం విశేషంగా అభిమానించింది. అప్పటి నుండి ఖాసాకు పత్రికా రంగంతో విడదీయరాని అనుబంధం ఏర్పడింది. అలా ఖాసా సుబ్బారావు చివరకు జర్నలిజం లోనే స్థిరపడి పోయారు. ఈ పత్రికకు ప్రకాశం పంతులు మేనేజింగ్ డైరెక్టర్గా, సంపాదకుడిగా వ్యవహరించాడు. కె.ఎం.ఫణిక్కర్ ఇన్‌చార్జి ఎడిటర్‌గా వ్యవహరించేవారు. ఖాసా సుబ్బారావుతో పాటు ఎస్.ఎన్.వరదాచారి, కోలవెన్ను రామకోటేశ్వరరావు, ఎం.చలపతిరావు మొదలైన వారు ఈ పత్రిక ఉప సంపాదకులుగా వ్యవహరించారు.

జాతీయ భావాలు అధికంగా ఉన్న ఖాసాను ప్రకాశం పంతులు ఏరికోరి తన పత్రిక సంపాదకునిగా నియమించు కున్నారు. రాజాజీతో పాటు పలువురు రాజకీయ ఉద్దండులు ఆయన కలంపోటుకు గురయ్యారు. అయినప్పటికీ అందరూ ఆయన్ను ఎంతో గౌవించే వారు. అభిమానించే వారు. టంగుటూరి ప్రకాశం ఈ పత్రికలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతే ఖాసా కార్మికుల పక్షాన నిలిచారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రకాశంకు ఘాటైన లేఖలు వ్రాసే వారు. ఆర్థిక సంక్షోభం వల్ల ఈ పత్రిక మూతబడింది. 1936 వరకు స్వరాజ్యలో పనిచేసిన ఖాసా అనంతరం కోల్‌కతా నుండి వెలువడే ఇండియన్ ఫైనాన్స్, ముంబాయి నుండి వెలువడే ఫ్రీ ప్రెస్ జర్నల్లో పని చేశారు. ఆ తరువాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాయింట్ ఎడిటర్‌గా, ఎడిటర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రభకు తొలి సంపాదకులు ఆయనే.

స్వతంత్ర భావాలు కలిగిన ఖాసా ఇతర పత్రికలలో ఇమడలేక స్వంతంగా పత్రికను ప్రారంభించారు. తన మిత్రుడు ఉప్పులూరి కాళిదాసు సహకారంతో 1946లో స్వతంత్ర అనే ఆంగ్ల వార పత్రికను ప్రారంభించారు. 1948లో తెలుగు స్వతంత్రను ప్రారంభించారు. ఈ రెండు వార పత్రికలను పదేళ్ల పాటు బలమైన రాజకీయ వార్తా పత్రికలుగా నడిపారు. తెలుగు స్వతంత్రలో చాలా అపురూపమైన సాహిత్యం చోటు చేసుకుంది. ఆ రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం తొలినాళ్ళలో లేకున్నా అప్పటికి ఔత్సాహిక రచయిత అయిన భరాగో ఉత్తరంలో కోరడంతో సరిదిద్దుకుని ఆపైన రచనలకు పారితోషికం ఇచ్చే సంప్రదాయం ప్రారంభించారు. బతికినంత కాలం నైతిక విలువలతో నీతినియమాలతో జీవించిన ఆయన 1961 జూన్ 16న మరణించారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

## ఆ కిటికీ తెరవరు

రోజూ చూస్తా... నవ్వులను
బాల్కనీలో పువ్వులను
వచ్చే వాళ్ళను వెళ్లే వారిని
కొన్నిసార్లు నెమ్మదిగా కదులుతున్న
మేఘాలు
మరికొన్ని సార్లు చినుకులు రాలుతున్నట్టు
ఒక రోజు అద్దాలు మంచు పట్టి
మసక మసక గా
కళ్ళద్దాలు తుడుచుకున్నట్టు
చూడాలి
ఎదో ఒక ఊరేగింపు వెళుతున్నది
వీధిలో రంగులు చల్లుకుంటూ
వెళుతున్నారు ఇంకోరోజు
మౌనంగా సాగుతున్న పడవల్లా
కదులుతారు
ఎదో అరుస్తున్నట్టు కొందరు
వెళుతున్నారు
రాత్రి దీపాలు వెలుగుతున్నవి
తేజోవంతమై ఈరోజు
రేపు చూస్తానా
మసక చీకట్లో తప్పిపోయిన
కుందేలు పిల్లలా
ఇంకోసారి పొగచూరిన గాజులా
ఎదో తెలియని రూపం లా
బొమ్మలు బొమ్మలు
రంగులేవో తెలియని చిత్రం లా..
కిటికీ ఇవతల నేను
ఒంటరిగా
ఒక్కసారిగా పరదాలు జారుతున్నాయి
ఇక
ఆ కిటికినీ ఎవరూ
తెరవలేరు
తెరవెనుక నేను దిగులుగా..

**- డా. సుంకర రమేశ్**
9492180764

# దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం చూపిన ప్రధానోపాధ్యాయుడు..!??



- చెవిటి మూగ బాలికకు విద్య ఎలా చెబుతాం వెటకారంగా సమాధానం.!
- ఏ టి డబ్ల్యూ కాదు కదా జిల్లా కలెక్టర్ చెప్పినా నేను జాయిన్ చేసుకో.. హెచ్ ఎం!!!???

**ముంచంగి పుట్టు జూన్ 16 మనం న్యూస్ :** దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ప్రభుత్వం న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేస్తున్న మూర్ఖత్వంతో నిర్లక్ష్యంతో కొంతమంది దివ్యాంగుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అంత చిక్కడం లేదు. బాధ్యత గల ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఒక దివ్యంగా బాలికకు పాఠశాలలో చేర్చుకోకుండా వెటకారకంగా మాట్లాడడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆమెను జాయిన్ చేసుకుంటే ఏ విధంగా విద్య బోధిస్తాము తనకు విద్య అవసరమా మూగదానికి ఎందుకు చదువు అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టు మండలంలో చోటుచేసుకుంది. ఏ టి డబ్ల్యూ ఆదేశాలతో పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని పాఠశాలలో చేర్చుకోకుండా వెనుకకు పంపించిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతంలో పలువురు మండిపడుతున్నారు. అల్లూరీ సీతారామరాజు జిల్లా ముంచింగుటు మండలంలోని జోలాపుట్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిరిగం. గున్నయ్య పై చర్య తీసుకోవాలనీ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కొర్రా త్రినాధ్ డిమాండ్ చేశారు,మాటలు రానీ మూగ,వినిపించని చెవిటి దానికి నా పాఠశాలలో జాయినింగ్ కు అవకాశం లేదని, ఏ టి డబ్ల్యూ ఓ కాదు కదా కలెక్టర్ చెప్పిన నేను చేర్చుకోను. ఎవరు ఏమి పీ.... తారో చూస్తాను అంటూ అసభ్యకర పదజాలలతో దూషించడమే కాకుండా ఎంత బతిమిలాడినా సస్య మీరా అనడంపై సర్వత్రా విమర్శలు విలువెత్తుతున్నాయి.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొర్రా త్రినాధ్,విద్యార్ధి స్వాతి తండ్రి కొర్రా లైకోన్ మాట్లాడుతూ సోమవారం జోలాపుట్ పాఠశాలలో ఆరవ తరగతికి జాయినింగ్ నిమిత్తం తీసుకెళ్లారు,మాటలు రానీ మూగ దానికి జాయినింగ్ చేయాలని అడిగే వారికి బుద్ధి ఉండాలని,ఒకవేళ జాయినింగ్ చేసిన ప్రయోజనం లేదని ఎటకారంగా మాట్లాడారని తెలిపారు,చేసేది లేక తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు, మంగళవారం జాయినింగ్ విషయం పై పాడేరు ఏ టి డబ్ల్యూ ఓ స్వర్ణ లత కి ఫోన్ ద్వారా సంప్రదించగాఎందుకు జాయినింగ్ చెయ్యరు, తప్పకుండా జాయినింగ్ చేస్తారు,అలాంటి వారికే ముందు ప్రాధాన్యత ఉండాలని మీరు ఇపుడే వెళ్ళాలని చెప్పారు,అక్కడే ఉన్న మా వారు కలిసిన ఎటుకారంగ మాట్లాడారు,ఈ విషయం పై ప్రధాన ఉపాధ్యాయులు సిరిగం. గున్నయ్య కి ఫోన్ ద్వారా కొర్రా త్రినాధ్ సంప్రదిస్తే కొర్రా స్వాతికి జాయినింగ్ చెయ్యమండి అన్నారు,ఎడిడబ్ల్యూ మాట్లాడారు కదా అని అడిగితే ఏటిడబ్ల్యూ కాదు కదా కలెక్టర్ చెప్పిన జాయినింగ్ చేసేది లేదు, మాటలు రాని మూగదానికి వినిపించని చెవిటి దానికి జాయినింగ్ చేసిన మాత్రాన ప్రయోజనం ఏమిటని దురుసుగా ఎగతాళిగా మాట్లాడి కించపరచారు, పేద పివిటిజి విద్యార్ధి స్వాతికి జాయినింగ్ చేయలేదు సరి కదా?మానసికంగా కించపరిచి ద్వవసించిన గున్నయ్య పై జిల్లా కలెక్టర్ కి,పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తామని తెలిపారు,

# గుడిలోవ దేవస్థాన ఆస్తులకు బహిరంగ వేలం...!!

**ఆనందపురం: మనం న్యూస్ : జూన్ 16**ఆనందపురం మండలం గుడిలోవలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథస్వామి వారి దేవస్థానానికి చెందిన కల్యాణ మండపం, దానికి ఆనుకుని ఉన్న భూమి, అలాగే వివిధ సర్వే నంబర్లలో ఉన్న దేవాదాయ భూములను మూడు సంవత్సరాల కాలపరిమితికి లీజుకు ఇవ్వడానికి సీల్ టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) తెలిపారు.ఈ నెల 17వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ఆనందపురం గ్రామంలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్నతాధికారుల సమక్షంలో వేలం నిర్వహించనున్న ట్లు వెల్లడించారు.వేలంలో ఎంపికైన లీజుదారులకు భూములు, కల్యాణ మండపం 2026 సెప్టెంబర్ 1 నుంచి 2029 ఆగస్టు 31 వరకు మూడు సంవత్సరాల కాలానికి లీజుకు ఇవ్వబడతాయని తెలిపారు. కల్యాణ మండపం వేలంలో పాల్గొనేవారు రూ.20 వేల ధరావత్తు (ఈఎండీ)ను, భూముల వేలంలో పాల్గొనేవారు షెడ్యూల్ ప్రకారం నిర్ణయించిన ధరావత్తు



మొత్తాన్ని కార్యనిర్వహణాధికారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ వేలంలో హిందువులు మాత్రమే పాల్గొనడానికి అర్హులని, దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు లేదా వివాదాల్లో ఉన్నవారు అనర్హులని స్పష్టం చేశారు. లీజుదారులు దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం రెండో, మూడో సంవత్సరాలకు 10 శాతం పెంపుదలతో లీజు రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.కల్యాణ మండపాన్ని కేవలం శుభకార్యాలకు మాత్రమే వినియోగించాలనీ, అశుభ కార్యక్రమాలు, అన్యమత ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. అలాగే మద్యం సేవనం, బాణసంచా కాల్చడం, రికార్డింగ్ డ్యాన్సులు, డీజే కార్యక్రమాలకు అనుమతి లేదన్నారు. లీజుకు తీసుకున్న భూములు లేదా కల్యాణ మండపాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సబ్ లీజుకు ఇవ్వకూడదని హెచ్చరించారు.వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనల కోసం గుడిలోవలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని ఈఓ కోరారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు



**సింహాచలం జూన్ 16 జూన్ మనం న్యూస్ :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు మంగళవారం సాయంత్రం కొండపైన భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ (ఐ/సి) రామరాజుతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలు, ముఖ్యంగా క్యూ లైన్లో భక్తులకు అందుతున్న సేవలను సమీక్షించారు.సాయంకాల వేళల్లో భక్తులకు తాగునీటి సరఫరా సక్రమంగా అందుతున్నదా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన ఈవో, క్యూ లైన్లో నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి, భవిష్యత్తులో శాశ్వత పరిష్కారంగా మరింత మెరుగైన వాటర్ సప్లై వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. అలాగే క్యూ లైన్లో నిర్వహణ పనులు, పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, వాష్రూమ్ల నిర్వహణ తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యమే దేవస్థానం ప్రధాన లక్ష్యమని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు సౌకర్యవంతమైన దర్శనానుభూతిని పొందే విధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణపై నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ సందర్భంగా ఈవో తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన ప్రాజెక్ట్ సేఫ్ ఫుడ్ శిక్షణా కార్యక్రమం

**పాడేరు (అల్లూరి జిల్లా)జూన్ :16 మనం న్యూస్ :** నేస్లే ఇండియా నేషనల్ స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా చేపట్టిన ప్రాజెక్ట్ సేఫ్ ఫుడ్ లో భాగంగా, అల్లూరి జిల్లా ఆహార భద్రతా విభాగం సహకారంతో పాడేరులోని కాఫీ హౌస్లో మంగళవారం నాడు వీధి ఆహార వ్యాపారులకు, అంగన్వాడీ వంట మనుషులకు ఐదు రోజుల 'ఫాస్టాక్' శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. రోజుకు 100 మంది చొప్పున ఐదు రోజుల పాటు ఈ శిక్షణ అందించనున్నామన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసి నాయుడు ,జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఉచిత హైజీన్ కిట్లను, సర్టిఫికేట్లను అందజేశారు.

**ఆహార భద్రత చట్టాలపై అవగాహన అవసరం**

ఈ కార్యక్రమంలో జడ్జి ఆర్. సన్యాసి నాయుడు మాట్లాడుతూ ఆహార భద్రత చట్టాలపై ప్రతి ఒక్క వ్యాపారస్తునికి అవగాహన అవసరమని, ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఆహార భద్రత పై ఫాస్టాక్ శిక్షణ ఎంతో అవసరం. సంతల్లో జరిగే ఆహార కల్తీల పట్ల, ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడేలా ఆహార కల్తీలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుల నమ్మకమే వ్యాపార అభివృద్ధి, అని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ పేర్కొన్నారు. అల్లూరి స జిల్లా ప్రముఖ పర్యాటక ప్రాంతం, ఇక్కడి బొంబూ బిర్యానీ, బెంబూ చికెన్, అరకు కాఫీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని పర్యాటకులకు, వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం ద్వారా వీధి



వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత వృద్ధి చేసుకోవచ్చు. ఈ 5 రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను వ్యాపారులు తమ దైనందిన జీవితంలో అమలు చేస్తూ ఆహార నాణ్యతను, శుభ్రతను పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేస్లే ఇండియా సీనియర్ మేనేజర్ డాక్టర్ వసీం అహ్మద్, నాస్వి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధి ఎమ్. సత్యనారాయణ, జిల్లా ఆహార భద్రతాధికారి ముత్యాల గ్రీష్మ పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణలపై సర్కార్ ఉక్కుపాదం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**పార్వతీపురం, జూన్ 16 మనం న్యూస్ :** రాష్ట్రంలోని చెరువులు, కుంటల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలని, ఎంతటి వారైన వదిలేది లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. చెరువుల పరిరక్షణ పట్ల ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల రక్షణే ధ్యేయంగా నడుం బిగించిన సర్కార్, ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోందన్నారు. మంగళవారం కలెక్టరేట్లో జరిగిన జిల్లా సమీక్షా మండలి సమావేశంలో మంత్రి పాల్గొని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## పార్టీల ప్రసక్తి లేదు.. నిష్పక్షపాతంగా చర్యలు!

ఈ సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చెరువుల్లో ఉన్న అన్ని రకాల ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణల తొలగింపు విషయంలో ఏ పార్టీ వారైనా సరే, ఎంతటి రాజకీయ రికమండేషన్లు ఉన్నా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా, నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెరువుల రక్షణకు అధికారులు కట్టుబడి ఉండాలని దిశానిర్దేశం చేశారు. చెరువుల ఆక్రమణల విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దని, రాజకీయాలకు అతీతంగా, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆక్రమణలన్నింటినీ పూర్తిగా తొలగించాలని తేల్చిచెప్పారు.

## వెనకడుగు వేసేదే లేదు..

గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, ప్రకృతి వనరులను ధ్వంసం చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనకాడదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# మహిళలను కించపరచడం వైసీపీ డి.ఎన్.ఎ.లోనే ఉంది

**విశాఖపట్నం జూన్ 16 మనం న్యూస్ :** వైసీపీ నాయకులకు మహిళల పట్ల కించిత్ గౌరవం భావం కూడా లేదు. సభ్యసమాజం తలదించుకునేలా నిత్యం అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. అవకాశం వచ్చిన ప్రతిసారి వారిని అణగదొక్కాలని, కించపరచాలని చూస్తున్నారు. మహిళలను అవమానాలకు గురి చేయడం వైసీపీ డి.ఎన్.ఎ.లోనే ఉంది. సరిగ్గా మూడేళ్ల క్రితం (2023 జూన్ 16) బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన గౌడ కులానికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్, ఆకతాయిల వేధింపుల నుంచి సోదరిని రక్షించుకునే క్రమంలో ప్రాణం పోగొట్టుకున్నాడు. ఒక వైసీపీ నేత మరో ముగ్గురితో కలిసి పెట్రోల్ పోసి ఆ బాలుడిని ఘోరంగా చంపేశారు. హత్య చేసిన నిందితులు బెయిల్ పై బయటకు వచ్చి రోడ్లపై దర్జాగా తిరుగుతున్నారు. శాంతిభద్రతల వైఫల్యానికి.. మహిళల అభద్రతకు ఈ సంఘటన ప్రత్యక్ష సాక్షి. తన దగ్గర పనిచేసే డ్రైవర్ ను ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేశారు. సొంత చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని చంపిన వారికి కొమ్ము కాస్తూ హత్య కేసు జగన్ పక్కదారి



పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. చెల్లిని కోర్టు చుట్టూ తిప్పుతున్నారు. నా ఎస్సీలు, నా బీసీలు అంటూ కపట ప్రేమ కురిపిస్తూ అయిదేళ్ల పాటు వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన దౌర్జన్య చరిత్ర జగన్మోహన్ రెడ్డి గారిది. కూటమి హయాంలో ఇలాంటి హేయమైన సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. హోం మంత్రి అనితను టార్గెట్ చేస్తూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ దిగజారుడు వ్యాఖ్యలు యావత్ మహిళా జాతిని అవమానపరిచాయి. అమర్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.

# యోగా వేడుకలకు అందరూ ఆహ్వానితులే

- జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్టణం జూన్ 16 మనం న్యూస్ :** ఈ నెల 21ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు విశాఖపట్టణం ఆర్కేబీచ్ వేదికగా జరిగే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని తప్పక విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ విజ్ఞప్తి చేశారు. మీడియా ప్రతినిధులు, జిల్లాలో ఉండే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేసే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రక్షణ దళాల్లో సేవలందించే ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పోర్టు, రైల్వే, పోస్టల్ విభాగాల్లో పని చేసే ఉద్యోగులు, విద్యా సంస్థల నిర్వాహకులు, బోధకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, యోగా నిపుణులు, స్వయం సహాయ సంఘాల మహిళలు,



విద్యార్థులు తదితర అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ మంగళవారం ప్రత్యేక ప్రకటన ద్వారా ఆయన ఆహ్వానం తెలిపారు.

# ఆరేళ్లుగా తప్పించుకుంటున్న గంజాయి నిందితుడి అరెస్ట్

**విశాఖపట్నం జూన్ 16 మనం న్యూస్ :** విశాఖపట్నం వన్ టౌన్ లో 2021లో గాంజా కేసులో ముద్దాయి జగన్నాథం ను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టుకి చెందిన జగన్నాథం సుమారుగా గత ఐదారు సంవత్సరాల నుంచి కూడా తప్పించుకుని తిరుగుతున్నాడు. నిఘా పెట్టిన పోలీసులు ఎట్టకేలకు సోమవారం అరెస్టు చేసి జరిగింది కోర్టులో ప్రొడ్యూస్ చేశారు.చాలా కాలంగా తప్పించుకుని తిరుగుతున్నప్పటికీ కూడాను చాక్చక్యంగా వ్యవహరించి ఈ ముద్దాయిని పట్టుకొని జైలుకు పంపించడం జరుగుతుంది. గాంజాయ్ కేసులో ముద్దాయిలుగా ఉన్నవాళ్లు ఎప్పటికీ తప్పించుకోలేరు అలాగే ఏ విధంగానైనా సరే వాళ్ళని చట్ట పరంగా శిక్షించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు




# వెన్నుపోటు, గొడ్డలివేటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**పార్వతీపురం, జూన్ 16 మనం న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిందని, ఈ రెండేళ్లల్లో రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రెండు సంవత్సరాల కాలంలో ఊహించని విధంగా అనేక సంక్షేమ పథకాలను అందించడంతో పాటు సమాంతరంగా అభివృద్ధిని కూడా ముందుకు తీసుకువెళ్తున్నామని వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభ - తల్లికి వందనం కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...జూన్ 12, 2024న తమ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే సమయానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీద ఉందని, చంద్రబాబు నాయుడు గారి సీనియారిటీ, కేంద్ర సహకారంతో ప్రస్తుతం కోలుకుంటూ ఆక్సిజన్ తీసుకునే స్థాయికి చేరిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వ ఆస్తులు సైతం తాకట్టు పెట్టారని విమర్శించారు.దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా, తల్లికి వందనం కింద ఒకే రోజున ఏకంగా 10,000 కోట్ల రూపాయలను తల్లుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత ప్రభుత్వం అరకొరగా లబ్ధిచేకూర్చితే.. ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా, ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి శభాష్ అనిపించుకుందని ప్రశంసించారు. గిరిజనులు ఎక్కువగా ఉండే మన్యం జిల్లా, ప్రభుత్వం విద్యా రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వల్ల వరుసగా రెండు సంవత్సరాలు ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గర్వంగా ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల (తోటపల్లి, వంశధార, మడ్డువలస మొదలైనవి) కోసం 2,500 కోట్లు కేటాయించామని, రాబోయే రెండేళ్లలో వీటిని పూర్తి చేయడానికి స్పష్టమైన టైం టేబుల్ రూపొందించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 'స్త్రీ శక్తి' వంటి పథకాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి మేలు జరుగుతోందని వివరించారు. రహదారుల పునర్నిర్మాణం,ఏనుగుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించమన్నారు. గతంలో పార్వతీపురం, మన్యం ప్రాంతాలకు రావాలంటేనే రహదారులు సరిగ్గా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, ప్రస్తుత ప్రభుత్వ చొరవతో రోడ్లన్నీ బాగుపడ్డాయని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంత మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రాంతాన్ని వేధిస్తున్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు డిప్యూటీ సీఎం, సీఎం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, త్వరలోనే దీనికి ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసేదని, అయితే ప్రస్తుతం దేశంలో రాబోయే రెండు సంవత్సరాలకు సరిపడా బియ్యం నిల్వలు ఉండటం వల్ల వారు సేకరించే పరిస్థితి లేదన్నారు. మనం పండించే బియ్యాన్ని రాష్ట్రంలో కొనేవారు లేరని, విదేశాలకు పంపే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వరి కాకుండా లాభసాటిగా ఉండే పామాయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. ఒక ఎకరా పామాయిల్ వేస్తే రెండో సంవత్సరం నుండి రూ. 1,50,000 ఆదాయం వస్తుందని, మొక్కలు, నీరు, కరెంట్, గొట్టాలు అన్నీ ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. దీనికి అనుసంధానంగా కొబ్బరి వేస్తే మరో లక్ష రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. యూరియా, డీఏపీలు తక్కువ ధరకు దొరుకుతున్నాయని రైతులు విచ్చలవిడిగా వాడటం వల్ల భూమి కలుషితమైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం సహాయ నిధి కోసం వచ్చే అప్లికేషన్లలో 10 లో 9 అప్లికేషన్లు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులవే ఉంటున్నాయని, దీనికి రసాయన ఎరువుల అతివాడకమే కారణమని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎరువుల పంపిణీ కోసం ఒక ప్రత్యేక యాప్ ఏర్పాటు చేశామని, రైతులందరికీ ఎక్కడా యూరియా



సమస్య రాకుండా చూసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, దేవాదాయ భూముల రైతుల పేర్లు లేకపోతే వ్యవసాయ శాఖ లేదా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. తద్వారా సమస్యను పరిష్కరించి యాప్ ద్వారానే పారదర్శకంగా ఎరువులు అందిస్తామని, దీనివల్ల ఎరువుల పక్కదారి పట్టడం ఆగుతుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీ, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి హామీలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం సృష్టించిన కోర్టు చిక్కులను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చాకచక్యంగా పరిష్కరించి, ఎలాంటి అవినీతి లేకుండా కంప్యూటరైజ్డ్ విధానంలో రికార్డు స్థాయిలో 16,700 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు.ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ రెండు సంవత్సరాల పాలనను విజయవంతంగా పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సమర్థ నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఏర్పడిన ఈ రెండేళ్ల కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తోందని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్వతీపురంలో నిర్వహించిన విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పనలో కూటమి ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు.వైసీపీని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన మంత్రి, 'గొడ్డలి పార్టీతో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి' అని పిలుపునిచ్చారు. వెన్నుపోటుకు, గొడ్డలివేటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని, సోనియా గాంధీని వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఇప్పుడు నీతి వాక్యాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించిన మంత్రి, సంక్లిష్టమైన డీఎస్సీ ప్రక్రియను మంత్రి నారా లోకేశ్ సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేస్తుంటే, జగన్ దానిపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ప్రజా వ్యవస్థలను దెబ్బతీశారని ఆరోపించారు. వైసీపీ ఒక విషవృక్షమని, ఆ పార్టీ తిరిగి తలెత్తకుండా రాజకీయంగా ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 నెలల్లోనే రాష్ట్రానికి రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ



కాట్రేనికోన, జూన్ 16 మనం ప్రతినిధి: కాట్రేనికోన మండలం లక్ష్మివాడ గ్రామ పంచాయతీలో జరుగుతున్న వీబీజీ రామ్ జీ పనులను ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు మంగళవారం పరిశీలించారు. ఉపాధిశ్రామికులకు పనులను అధిక సంఖ్యలో కల్పించి, సరాసరి వేతనం అధికంగా పొందే విధంగా తగు చర్యలు చూపాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రాథమిక చికిత్సకి సంబందించిన కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని క్షేత్ర సహాయకులు వికాస్ ను ఆదేశించారు. వడదెబ్బకు గురి కాకుండా ఉపాధి శ్రామికులు తగు జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు.

## అన్నవరంలో టీడీపీ రెండేళ్ల పాలన విజయోత్సవ సభ

- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన ఎమ్మెల్యే సత్య ప్రభ



అన్నవరం, మనం న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం వన్ రిసార్ట్స్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా భారీ విజయోత్సవ సభను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ పనితీరుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాల్లో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అలాగే రైతుల సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాల పెంపు, మహిళా సాధికారత కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. పారిశ్రామిక రంగంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్వత సురేష్ , వెన్నా శివ, బద్ది రామారావు, రాజాల చిట్టిబాబు, వీర్ల సూరిబాబు, బండారు సురేష్ , పిల్లి ప్రసాద్ రాయవరపు శ్రీను అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నమోదు ప్రక్రియలో పాల్గొన్న శాసనసభ దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం, జూన్ 16, మనం న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నమోదు ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను ధ్రువీకరించుకున్న శాసనసభ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు. అర్హులైన ప్రతి ఓటరు సర్ నమోదు ప్రక్రియలో పాల్గొని తమ వివరాలను ధ్రువీకరించుకొని, ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా మరియు ఖచ్చితంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆఔఅ ఏలూరి మూర్తి మరియు బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అత్యంత విలువైనది

- తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు



నరసాపురం, జూన్ 16 (మనం న్యూస్) :ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని ప్రతి ఓటరు తమ యొక్క వివరాలను ఎన్నికల జాబితాలో సక్రమంగా నమోదయ్యేందుకు సహకరించాలని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు సూచించారు. పట్టణంలోని 18వ వార్డులో మంగళవారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) డోర్ టు డోర్ అవగాహన మరియు ధృవీకరణ కార్యక్రమంలో పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బిఎల్వోలు, బిఎల్ఏలు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరి చూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ నరేష్, సమతం వెంకటేశ్వరరావు, షేక్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ మృతి పట్ల మంత్రి సుభాష్

అమలాపురం, జూన్ 16: మనం న్యూస్ అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు కొండేపూడి సత్యనారాయణ మృతి పట్ల రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొండేపూడి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జర్నలిజం విలువలను పాటిస్తూ సమాజంలోని సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసిన సత్యనారాయణ మృతి తీరనిలోటని మంత్రి సుభాష్ సంతాపం తెలియజేశారు. ఆంధ్రభూమి రిపోర్టర్ గా పనిచేస్తున్నప్పటి నుంచి సత్యనారాయణతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన మృతి బాధాకరమన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు తమ ఆరోగ్యం పరిరక్షించు కోవాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

## కుక్కునూరు మండల సమస్యల పరిష్కారానికి మంత్రుల హామీ

- ఏలూరు విజయోత్సవ సభలో వినతిపత్రాలు అందజేసిన జనసేన నేతలు



కుక్కునూరు, జూన్ 16( మనం న్యూస్ ) కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏలూరులో నిర్వహించిన విజయోత్సవ సభలో కుక్కునూరు మండలానికి సంబంధించిన పలు సమస్యలను రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి పట్టాల పేరుతో గిరిజనులకు ఇళ్లు మంజూరైనట్లు ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల వాస్తవానికి ఇళ్లు లేకపోయినా ఇళ్లు ఉన్నట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారని, దీంతో అర్హులైన గిరిజనులకు కొత్త ఇళ్ల మంజూరు నిలిచిపోయిందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్తో మాట్లాడి సమస్యను పరిష్కరించి అర్హులకు ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ను కలిసి కుక్కునూరు మండలంలో శ్రీ శక్తి పథకం (ఉచిత బస్సు ప్రయాణం) మహిళలకు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, దీపం పథకం గ్యాస్ సబ్సిడీ కూడా పలు కారణాలతో కొందరు లబ్ధిదారులకు అందడం లేదని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి అక్కడే ఉన్న విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇక వెబ్ల్యాండ్ను తెరవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసి ఏడు నెలలు గడిచినా ఇంకా అమలు కాలేదని జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, అతి త్వరలో వెబ్ల్యాండ్ను ఓపెన్ చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు కుక్కునూరు మండల ప్రజల సమస్యలపై వినతిపత్రాన్ని మంత్రి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అందజేశారు.

అనంతరం కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి (రాధాకృష్ణయ్య)ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్ల కోటి, తోటకూర రవి చందర్ , నూకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పై అత్యంత పారదర్శకంగా పరిష్కర మార్గాలపై దృష్టి సారించాలి



- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం, జూలై 16: మనం న్యూస్ః భూమి వ్యహారాలు, రీసర్వే, రెవిన్యూ అంశాలపై వచ్చే అర్జీదారుల ఆర్జీలు పూర్తి పారాదర్శకంగా పరిష్కరమార్గాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22-అ భూములు, రీ-సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, గృహవసతి, సీజనల్ కండిషన్స్ వంటి వాటిపై తదితర అంశాల పురోగతిపై జిల్లాల వారీగా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవెన్యూ, సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆధునిక సాంకేతికత వినియోగంతో భూ సరిహద్దులు పక్కాగా ఉండేలా అత్యాధునిక రోవర్లను వినియోగించాలన్నారు. రానున్న జనవరి నాటికి జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సంపూర్ణంగా ముగించి, రైతులకు సురక్షితమైన కొత్త పాస్ పుస్తకాలను అందించాలన్నారు.

జిల్లాలో వర్షధార, కాలువలు, భూగర్భ జలాలు మరియు చెరువుల ఆధారంగా సాగు ప్రాంతాలను వివిధ ప్రమాణాల ఆధారంగా విశ్లేషించి ప్రమాద స్థాయిని నిర్ధారించే విధంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి, డిఆర్ఓ వి .సుబ్బారావు, ఆర్డీవోలు జి .మమ్మీ, జీ.వి.వి సత్యనారాయణ, ఏ.సరళావతి ఎస్ డి సి డి. అచ్చుత కుమారి జిల్లా అటవీ శాఖ అధికారి ఎం. వి.ప్రసాద రావు, సర్వేన ల్యాండ్ రికారడ్స్ ఏ.డి. కే.ప్రభాకర్, అగ్రికల్చర్ ఏ డి ఎం. రామారావు ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ ఏ వి ఎస్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం



నరసాపురం, జూన్ 16 (మనం న్యూస్) : నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం పంచాయతీ పరిధి నక్కావారిపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల హాస్టలును మంగళవారం రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని వంటగది, డైనింగ్ హాలు టాయిలెట్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. ఆఫీసులో స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టరును పరిశీలించి ప్రిన్సిపల్ మౌనికను వివరాల అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగించే టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వసతి గృహంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. తమ హాస్టలుకు సొంత భవనం లేదని విద్యార్థులు తెలుపగా స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజుల దృష్టికి తీసుకువెళ్లి సొంతంగా భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొల్లు పెద్దిరాజు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉన్నత విద్యావంతులైన బీసీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మౌనిక, మండల తెదేపా అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు దొంగ మురళి, కొడమంచిలి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## జీవీఎస్వీఆర్ఎం మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ



పాలకొల్లు,జూన్ 16,మనం ప్రతినిధి జీవీఎస్వీఆర్ఎం మోడల్ ప్రైమరీ స్కూల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల శాశ్వత దాత శ్రీ పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ ఉచితంగా పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు కాపీ, డైరీ, టేబుల్స్ బుక్, నంబర్స్ బుక్, కర్సివ్ రైటింగ్ బుక్, సచిత్ర వర్ణమాల, ఆల్ఫాబెట్స్ బుక్, పెన్సిల్ కిట్, క్రేయాన్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ మాట్లాడుతూ, ‘విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంటే పిల్లలు మరింత ఆసక్తితో నేర్చుకుంటారు. నేను అందించిన టేబుల్స్ బుక్ ద్వారా గుణకార పట్టికలను సులభంగా నేర్చుకోగలరు. నంబర్స్ బుక్ సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుంది. సచిత్ర వర్ణమాల, ఆల్ఫాబెట్స్ బుక్ ద్వారా తెలుగు, ఆంగ్ల అక్షరాలను సులభంగా గుర్తించి చదవడం, రాయడం నేర్చుకుంటారు. కర్సివ్ రైటింగ్ బుక్ ద్వారా అందమైన చేతిరాత అలవడుతుంది. డైరీ, తెలుగు కాపీ ద్వారా నిత్యాభ్యాసం మెరుగుపడుతుంది. పెన్సిల్ కిట్, క్రేయాన్స్ పిల్లల్లో సృజనాత్మకతను, చిత్రలేఖనంపై ఆసక్తిని పెంచుతాయి. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలనే సంకల్పంతో ఈ విద్యా సామగ్రిని అందిస్తున్నాను. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను‘ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ, ‘విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో విలువైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించిన మా పాఠశాల శాశ్వత దాత పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ సేవలు ఆదర్శప్రాయమైనవి. వారి సహకారం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము‘ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి గారు, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత ఎన్ నందిని , లీలా కుమారి . యం.మమత పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాటపళ్ళ నాగదుర్గ వరప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష , రూ.6లక్షల జరిమానా

- తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

తిరుపతి, జూన్ 16(మనంన్యూస్)ః ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి శ్రీ నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం (ఖళిఅభిఖీఊ) కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ శ్రీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 74/2018 కేసులో ఈ ముద్దాయి పెరువాళ్లపల్లి బీటు, టీఎన్ పాళెం సెక్షన్, తిరుపతి రేంజ్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, వేలూరు జిల్లా అనైకట్టు తాలూకా, పెరియపట్టి గ్రామానికి చెందిన ముత్తు ఎలుమలై, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## బిఆర్ఎస్ అవగాహన సదస్సు విజయవంతం చేయండి

భీమదేవరపల్లి జూన్ 16 మనం న్యూస్: హుస్నాబాద్ లో జరిగే బిఆర్ఎస్ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మండల సురేందర్ పిలుపునిచ్చారు. ఈ నెల 17 హుస్నాబాద్ లో ప్రైవేట్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసే బిఆర్ఎస్ కార్యకర్తల అవగాహన సదస్సు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు తో పాటు రాష్ట్ర అగ్రనాయకత్వం హాజరవుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు

## ప్రకృతి వ్యవసాయానికి ‘ వికృతి‘

- కానరాని ప్రాజెక్టు సిబ్బంది
- విఫలమైన ప్రకృతి వ్యవసాయం
- ఏపీ సీఎన్ ఎఫ్ నిధులు దుర్వినియోగం



ఆత్మకూరు జూన్ 16 మనం న్యూస్ జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ల నిర్లక్ష్యం కారణంగా మండలంలో ప్రకృతి వ్యవసాయం‘ వికృతి‘ గా మారింది దీంతో మండలంలోని ప్రకృతి వ్యవసాయం ప్రగతి కనుమరుగయ్యింది వ్యవసాయంపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్నారు అవగాహన లోపంతో పంటల సాగులో పంటల కు వ్యాపించిన చీడపురుగుల నివారణకు రసాయన మందులు ఎరువులు వాడుతున్నారు దిగుబడి తాత్కాలికమే అయినా ఎక్కువ మోతాదులో రసాయన మందులు వాడడంతో భూమి సారం కోల్పోతుంది అంతేకాకుండా పంటలకు విషపూరితమైన మందులు వాడడం వల్ల మనం తినే ఆహారం కలుషితమై ఆరోగ్య సమతుల్యత పూర్తిగా దెబ్బతింటుంది పుట్టే సంతతి కూడా జన్యుపరమైన లోపాలు తలెత్తుతున్నట్లు వివిధ సర్వేలలో తేలుతున్నాయి వాటి నివారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంస్థల సహకారంతో రసాయన మందులను తగ్గించి ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పేడ ఎరువు ద్వారా జీవామృతం లాంటి వాటిని ఉపయోగించి ఆరోగ్యకరమైన పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సుస్థిర వ్యవసాయ ప్రగతి ని విస్తరింపజేసే దిశగా కేంద్రం నుండి రైతు సాధికార సంస్థలు రాష్ట్ర నిధుల నుండి ఏపీ సిఎన్ఎఫ్ కు ప్రతి ఏడాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుంది జిల్లాలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు జిల్లా అధికారులు గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడానికి ప్రాజెక్టు యొక్క ఐ సి ఆర్ పి లో ట్రైనింగ్ ఐ సి ఆర్ పి లు ఎల్ వన్ ఎల్ టు ఎల్ త్రీ గా వారి వారి స్థాయిలను బట్టి ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలను నియమించారు వీరు క్షేత్రస్థాయిలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి వ్యవసాయంపై ఆసక్తి చూపేలా చేయాలి ప్రాజెక్టు నుండి కార్యకర్తలకు తగిన వేతనం చెల్లిస్తుంది అయితే వీరిని పర్యవేక్షించేవారు లేక ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు వీరి వీధి నిర్వహణ లోపం కారణంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం అన్నది ఏదో తెలియకుండా పోయింది ప్రాజెక్టు సిబ్బంది ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి ఉన్న రైతుల కు ప్రభుత్వం నుండి ప్రకృతి వ్యవసాయ పరికరాలను విత్తనాలను చిరుధాన్యాలు ఎన్ పి ఎం షాప్స్ కాషాయ పిచికారీ డ్రమ్ములు కలుపుతీత పరికరాలు విత్తన శుద్ధి తార్పాల్ పట్టలు ప్రకృతి వ్యవసాయ సాగు రైతులకు ప్రోత్సాహంగా ప్రభుత్వం అందజేస్తుంది ప్రకృతి వ్యవసాయ అధికారులు మచ్చుకైనా కానరాకపోవడంతో మండల రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపే వారే లేరు అయితే సంబంధిత నిధులు మాత్రం మండలంలో ఖర్చు చేస్తున్నట్లు రికార్డులలో నమోదు అవుతున్నట్లు సమాచారం ప్రకృతి వ్యవసాయమే కానరాకుంటే నిధులు ఎలా ఖర్చయ్యాయి అన్నది మండలంలోని రైతులు ప్రశ్నార్థకం వ్యక్తం చేస్తున్నారు మండలానికి ఎన్ని నిధులు వస్తున్నాయి ప్రకృతి వ్యవసాయ మండల కార్యకర్త క్షేత్రస్థాయి కార్యకర్తలు ఎవరన్నది రైతులకు తెలియకపోవడం శోచనీయంగా ఉంది ఇప్పటికైనా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ అధికారులు మండలం ని సందర్శించి ప్రకృతి వ్యవసాయ ప్రగతి సాధించడానికి బాధ్యత వహించాలని రైతులు కోరుతున్నారు

## గంజాయి మరియు మాదక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసుల ఉక్కుపాదం

- యువత భవిష్యత్తుతో చెలగాటమాడేవారిని ఉపేక్షించం

చిత్తూరు జూన్16మనం న్యూస్: జిల్లాలో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరాయంగా ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఒక ప్రకటనలో తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దాడులు, వాహన తనిఖీలు, నిఘా చర్యలు, అవగాహన కార్యక్రమాలు, డ్రగ్ టెస్టింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 2026 జనవరి నుండి నేటి వరకు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన మాదక ద్రవ్యాల నిరోధక చర్యలలో భాగంగా, 28 లక్షల విలువైన 151 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా, 18 కేసులు నమోదు చేసి, 8 లక్షలు విలువ గల 5 వాహనాల స్వాదీనం మరియు 36 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై జిల్లా పోలీసు శాఖ నిరంతర ప్రత్యేక చర్యలు కొనసాగిస్తోందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేకంగా డ్రగ్ డిటెక్షన్ టెస్టింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. వివిధ హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, అనుమానిత ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీలలో 260 మందికి డ్రగ్/గంజాయి టెస్టులు నిర్వహించగా, 18 మంది పాజిటివ్గా గుర్తించబడ్డారని తెలిపారు. పాజిటివ్గా గుర్తించబడిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ మరియు పునరావాస చర్యలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు.



# సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలు పచ్చదనంతో కళకళ లాడాలి

**సంక్షేమ పాఠశాలలు , వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం చేయండి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**

కర్నూలు , జూన్ 16 మనం న్యూస్ :- జిల్లాలోని సంక్షేమ పాఠశాలలు మరియు వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం గా సాధించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ లో సంక్షేమ పాఠశాలలు , మున్సిపాలిటీ , డ్వామా , రూరల్ వాటర్ సప్లై , డీపీవో , నెట్ జీరో మొదలగు అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సమావేశం నిర్వహించి సంక్షేమ పాఠశాలలు , వసతి గృహాలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడానికి పనులు వేగవంతం చేయడానికి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలను హెల్తీ క్యాంపస్ లుగా తీర్చిదిద్దడం లో భాగంగా ఆల్ట్రా హైడెన్సిటీ మొక్కలు నాటడానికి గుర్తించిన 10 స్కూళ్లలో వెంటనే పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో మొక్కలు నాటే చర్యలు తీసుకోవాలని , అలాగే రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు ఎక్కువమంది సిబ్బందిని ఏర్పాటు చేసుకుని వెంటనే 10 రోజు ల లో ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన కార్యాచరణ వెంటనే పూర్తి చేయాలని డ్వామా పిడి నరసింహారెడ్డిని ఆదేశించారు.

# కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడి మృతి



మంత్రాలయ జూన్, 16,మనం న్యూస్ః కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మంత్రాలయం గ్రామ శివారులో ఉన్న అభయాంజనేయ స్వామి విగ్రహం దగ్గర మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు , పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక లోని మైసూర్ జిల్లా కృష్ణరాజనగర్ తాలుక వడ్డేరకొప్పల గ్రామానికి చెందిన హరిష్ కుటుంబ సభ్యులతో మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చారు. ఉదయం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆటోలో పంచముఖలో వెళ్ళుతుండగా మంత్రాలయం శివారులో ఉన్న అభయాంజనేయస్వామిని దర్శించుకునేందుకు వెళ్ళారు. అక్కడ అభయాంజనేయస్వామి దర్శనం ముగించుకొని రోడ్డు దాటుతుండగా మంత్రాలయం నుంచి రాయచూరు వెళ్ళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు అతివేగంగా అజాగ్రత్తతో వచ్చి కార్తీక(4) అనే బాలుడిని ఢీకొట్టింది. దీంతో బాలుడికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి , ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కళ్ళముందే కుమారుడు మృత్యువాత పడడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.



## 24న జొన్నగిరికి సీఎం పర్యటన..

తుగ్గలి జూన్ 16(మనం న్యూస్ ): ఈ నెల 24న ముఖ్యమంత్రి నారా బాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జొన్నగిరి గోల్ మైన్స్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను డీఐజీ కోయ ప్రవీణ్ మంగళవారం పరిశీలించారు.సీఎం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్ నిర్మాణం,వేదిక నిర్మాణం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గోల్ మైన్స్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించి, పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరామయ్య, సీఐ పులి శేఖర్ గౌడ్, ఎస్సై ఎన్సీ మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# అమర్నాథ్ గౌడ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బీవీ



ఎమ్మిగనూరు జూన్ 16 మనం న్యూస్: పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అమర్నాథ్ గౌడ్ ఘటన రాష్ట్ర రాజకీయ చరిత్రలో మరచిపోలేని విషాదకర సంఘటనగా నిలిచిపోయిందన్నారు. పదో తరగతి చదువుతున్న అమాయక విద్యార్థిని పెట్రోల్ పోసి సజీవదహనం చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

అమర్నాథ్ గౌడ్ కుటుంబం ఇప్పటికీ ఆ బాధ నుంచి కోలుకోలేకపోతుంటే, ఆ ఘటనకు బాధ్యులైన వారు ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా వ్యవహరించడం మరింత బాధాకరమని అన్నారు. ఇలాంటి అమానుష ఘటనలు సమాజానికి చెడు సంకేతాలని, ప్రజాస్వామ్యంలో హింసకు ఎలాంటి స్థానం లేదని పేర్కొన్నారు. అమర్నాథ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, స్థానిక నాయకులు, బీజేపీ మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్ ఇంటింటా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

కౌతాళం, జూన్ 16 మనం న్యూస్: నిన్నటి రోజున నుండి కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం నిర్వహించిన(సర్) ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల ఇంటింటా సర్వే కార్యక్రమంలో ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రోజున గోతులదొడ్డి గ్రామంలో గ్రామ బూత్ లెవెల్ అధికారులు మరియు మా తెలుగుదేశం కుటుంబ సభ్యులు బూత్ కన్వీనర్ లతో కలిసి ప్రతి ఓటర్ సమస్యలను విని పరిష్కారం చూపుతూ, దీని ద్వారా అక్రమ, డూప్లికేట్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా ఈరోజు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లక్కే గోవిందు, అధికారులు,గ్రామ తలారి,రఘు, మచ్చా,దుర్గయ్య మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్లేట్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**పీడిఎస్ యూ పీఎస్ యూ విద్యార్థి సంఘాలు డిమాండ్**




మంత్రాలయం, జూన్ 16,మనం న్యూస్; మంత్రాలయం ఉన్నటువంటి స్లేట్ ప్రైవేట్ పాఠశాల విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, పీఎస్ యూ జిల్లా కార్యదర్శి సురేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పాఠశాల యందు ధర్నా చేయడం జరిగింది, అనంతరం ఎంఈవో 2 కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లేట్ ప్రైవేట్ పాఠశాల యందు ఫీజులు 20 వేలు నుండి 40 వేల రూపాయల వరకు ఫీజులు అధిక మొత్తంలో దండుకుంటున్నారు విద్యార్థులకు స్టేషనరీ ఫీజు ,డ్రెస్ ఫీజు ,అడ్మిషన్ ఫీజు అంటూ నానా రకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారు మండల స్థాయిలో ఫీజులు తీసుకోకుండా కార్పొరేటు స్థాయిలో ఫీజులు వసూలు చేయడం దారుణం అన్నారు. ఈ పాఠశాల నిర్వహణ పక్క బిల్డింగ్ కాకుండా కంటైనర్లు మరియు సిమెంట్ సైడ్లు లో నిర్వహిస్తున్నారు విద్యార్థులు ఆ వేడి తట్టుకోలేక అస్వస్థతకు గురి అవుతున్నారు దీనిపై అనేక సార్లు విద్యాధికారులు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని మండల స్థాయిలో ఫీజులు బోర్డు ను ఏర్పాటు చేయాలని లేని యెడల దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష్, రాజు, నర్సప్ప, ప్రభుదాసు,అంజి,విజయ్,వంశీ పాల్గొన్నారు.



## టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి తిరుపాలు ఎన్నిక

కర్నూలు జూన్ 16మనం న్యూస్: టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి తిరుపాలు ఎన్నిక₹ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా టీ తిరుపాలు ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు కార్మిక రంగానికి తీవ్రమైన అన్యాయం చేశారన్నారుకార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి - టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి తిరుపాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల దేశంలోని కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి తిరుపాలు విమర్శించారు. కార్మికులకు గతంలో ఉన్న అనేక హక్కులను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరిచిందని ఆయన పేర్కొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ



పాలకొల్లు, జూన్ 16,మనం ప్రతినిధి : మానవ సేవే మాధవ సేవ గా భావించి వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. యలమంచిలి మండలం ఆర్యపేట పంచాయితీ భరత్ పేటకు చెందిన పేద కుటుంబానికి చెందిన తాడి అరుణ్ కుమార్ ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితం కావడం, అతని పోషణ భారాన్ని మోస్తున్న తల్లి పడుతున్న వెతల గురించి స్థానిక ఉపాధ్యాయుడు మండపాక రాంబాబు క్లబ్ దృష్టికి తీసుకురావడం తో మంగళవారం ఆ కుటుంబానికి క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు నిత్యావసరాలతో పాటు 4 వేల రూపాయల నగదును కూడా అందించారు. అలానే చించినాడ అరుంధతి పేటకు చెందిన ముమ్మిడివరపు మరియమ్మ బైపాస్ సర్జరీ అనంతరం మందులు కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని క్లబ్ కు తెలుపడం తో ఆమెకు 6 వేల రూపాయల మందులను అందించడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, కఠారి నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయుడు మండపాక రాంబాబు, కానేటి బాలరాజు, స్థానికులు పాల్గొన్నారు...

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- **ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి**



ఎమ్మిగనూరు జూన్ 16 మనం న్యూస్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర రెడ్డి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ రద్దీని నియంత్రించాలని ఆదేశించారు. పట్టణంలో జనాభా పెరుగుదల, వాహనాల రాకపోకలు అధికమవడం, రహదారులపై అనధికార ఆక్రమణలు పెరగడం వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాణిజ్యపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న యెమ్మిగనూరులో రహదారుల విస్తరణ లేకపోవడం, రోడ్ల అంచులను ఆక్రమించుకోవడం వల్ల ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గాంధీ చౌక్-గోనెగండ్ల జంక్షన్, గోల్ బజార్, అంబేద్కర్ సర్కిల్, సోమప్ప సర్కిల్ వంటి ప్రధాన ప్రాంతాల్లో ఆక్రమణలు మరియు అక్రమ పార్కింగ్ కారణంగా రహదారులు ఇరుకుగా మారి ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతోందని ఈ నేపథ్యంలో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, ఆర్ బి శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. అలాగే అక్రమ పార్కింగ్ కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారుల విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రజల సౌకర్యం, రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్న ఎమ్మెల్యే, పట్టణవ్యాప్తంగా వాహనాలు మరియు పాదచారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా అధికారులు సమన్వయంతో వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడంతో పాటు మెరుగైన రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు.




## ఫీజుల దోపిడీపై కర్నూలు డిఇఓకు విద్యార్థి సంఘాల వినతి

కర్నూలు జూన్ 26మనం న్యూస్: కర్నూలు నగరంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక భారం మోపుతున్న నేపథ్యంలో, ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు నేడు కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సుధాకర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు చేపట్టి తరగతులు నిర్వహిస్తున్నాయని, ఇటువంటి చర్యలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# అమెరికా విమాన ప్రమాదంలో కౌతాళం వాసి దుర్మరణం

- **మృతుడు రాజా నగర్ క్యాంప్ నివాసి**
- **సుబ్రమణ్యం రాజు కుమారుడు దాట్ల సాయి కార్తీక్ వర్మ**
- **ఈ ప్రమాదంలో మొత్తం 12 మంది మృతి..**



కౌతాళం,జూన్ 16 మనం న్యూస్ః అమెరికాలో జరిగిన ఒక ఘోర విమాన ప్రమాదంలో కర్నూలు జిల్లా మండల కేంద్రమైన కౌతాళం సమీపంలోని రాజనగర్ క్యాంపుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు సుబ్రమణ్యం రాజు కుమారుడు దాట్ల సాయి కార్తీక్ వర్మ మృత్యువాత పడ్డారు.ఆదివారం జరిగిన ఈ ప్రమాద విషయం సోమవారం తెలుసుకున్న సుబ్రమణ్యం రాజు సోమవారం అర్ధరాత్రికి హుటాహుటిన భీమవరం చేరుకున్నట్లు ఆయన ఫోన్లో మంగళవారం వివరించారు. సుబ్రమణ్యం రాజు కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.కాగ గత 2023లో కుంబలనూరు క్యాంపుకు చెందిన సూరిబాబు మనవరాలు జాహ్నవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దాట్ల సాయి కార్తీక్ వర్మ ఆంధ్రప్రదేశ్లోని పశ్చిమ గోదావరి జిల్లా,భీమవరం ప్రాంతానికి చెందినవారు.ఉన్నత చదువుల కోసం కొన్ని సంవత్సరాల క్రితమే ఆయన అమెరికాకు వెళ్లారు.అక్కడ ఎంతో కష్టపడి చదివి ఇటీవలే తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ' నుండి కార్తీక్ వర్మ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.చదువు పూర్తయిన తర్వాత మంచి కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం సంపాదించి,ప్రస్తుతం కాన్సాస్ రాష్ట్రంలో నివసిస్తున్నారు. వీకెండ్ ఆదివారం సరదాగా గడపడానికి లేదా స్కైడైవింగ్ సాహస క్రీడలో పాల్గొనడానికి వెళ్లిన సమయంలో ఈ దారుణం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. కెరీర్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతూ తల్లిదండ్రులకు అండగా ఉంటాడనుకున్న కొడుకు ఇలా విగతజీవిగా మారడంతో భీమవరంలోని ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిన విమానం అధికారులు, అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం పసిఫిక్ ఏరోస్పేస్ పీ750 రకానికి చెందిన ఒక స్కైడైవింగ్ విమానం మిస్సోరీలోని బట్లర్ మెమోరియల్ ఎయిర్పోర్ట్ నుండి టేకాఫ్ అయ్యింది. అయితే గాల్లోకి లేచిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం లేదా మరేదైనా కారణం చేత విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ విమానంలో పైలట్తో పాటు 11 మంది స్కైడైవర్లు ప్రయాణిస్తున్నారు. ప్రమాదం యొక్క తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో విమానంలో ఉన్న 12 మంది అక్కడికక్కడే మరణించినట్లు మిస్సోరీ స్టేట్ హైవే పెట్రోల్ స్థానిక అత్యవసర నిర్వహణ అధికారులు అధికారికంగా ధృవీకరించారు.

### దర్యాప్తు ప్రారంభించిన అంతర్జాతీయ సంస్థలు

ఈ ఘోర ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ , నేషనల్ ట్రాన్స్పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ సంయుక్తంగా రంగంలోకి దిగి దర్యాప్తును ప్రారంభించాయి. 'విమానం రన్వే వీడిన కొద్ది నిమిషాలకే కంట్రోల్ రూమ్తో సంబంధాలు తెగిపోయాయి. సాంకేతిక లోపమా వాతావరణ పరిస్థితులా లేక పైలట్ తప్పిదమా అనే కోణాల్లో పూర్తిస్థాయి విచారణ జరుపుతున్నాం' అని విచారణ అధికారులు తెలిపారు.బ్లాక్ బాక్స్ ,విమాన శకలాలను సేకరించి ల్యాబ్కు తరలించారు.తెలుగు సంఘాల దిగ్భ్రాంతి సోషల్ మీడియాలో నివాళులు కార్తీక్ వర్మ అకాల మరణ వార్త వినగానే అమెరికాలోని తెలుగు సంఘాలు తానా,నాటా,స్థానిక ప్రవాస భారతీయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కార్తీక్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి, ముఖ్యంగా ఆయన స్వగ్రామమైన భీమవరానికి పంపించడానికి అవసరమైన ఏర్పాట్లను, రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదింపులను తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ముమ్మరం చేశారు. ఫేస్బుక్,లింక్డ్ఇన్, ఎక్స్ వేదికగా కార్తీక్ వర్మ స్నేహితులు ఆయనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ సంతాపం తెలుపుతున్నారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఒక యువ టెక్కీ జీవితం ఇలా అర్థాంతరంగా ముగిసిపోవడం రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాద ఛాయలను మిగిల్చింది.

## 500 మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు నాగేంద్ర కుమార్



నందవరం జూన్ 16 మనం న్యూస్: నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో వెనకబడటానికి కారణం తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం ముఖ్య కారణం... అటువంటి గ్రామాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనకవీడు గ్రామానికి చెందిన గణిత ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ప్రతి సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, జిరాక్స్ , ఎగ్జామ్ కిట్స్ అందిస్తూ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఉత్తీర్ణత లో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని , ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 2000/- రూపాయల నగదును అందిస్తూ వారిని సన్మానిస్తూ , ప్రోత్సహిస్తున్నందుకు గ్రామ ప్రజలు నాగేంద్ర కుమార్ సార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ 2025 -2026 విద్యా సంవత్సరం లో కూడా పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కూడా 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు శిరీషమ్మ 532 , వీరేంద్ర 508, గీతాంజలి 505 మార్కులు సాధించారు.ఈ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసుల ఆధ్వర్యంలో 2000 రూపాయల నగదును అందిస్తూ వారిని సన్మానిస్తూ తల్లిదండ్రులను అభినందించడం జరిగింది. ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గణిత ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విజయ. రాము.శంకర్, విజయ్ కుమార్, గురు ప్రసాద్. రాజశేఖర్, రామాంజనేయులు, నాగరాజు.శ్రీనివాసులు మరియు గ్రామ ప్రజలు ఉరుకుంద, హనుమంతు. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే చేసిన తహసిల్దార్ అబ్దుల్ వాహబ్..



నందవరం జూన్ 16 మనం న్యూస్: నందవరం మండలంలోని ఇంటింటి ఖిఐఖ సర్వేలోకూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం హెడ్ క్వార్టర్ బూత్ నెంబర్ 37నందు ఖిఐఖ సర్వే నిర్వహించడమైనది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ అబ్దుల్ వహాబ్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ సర్వే ఆంధ్రప్రదేశ్లో ప్రారంభమైంది. జూలై 14 వరకు కొనసాగే ఈ ఇంటింటి సర్వేలో, బూత్ స్థాయి అధికారులు మీ ఇంటికి వచ్చి ఓటరు జాబితా వివరాలను పరిశీలిస్తారు. ఓటర్ల జాబితాలో లోపాలను సవరించడం, మరణించిన వారి లేదా డూప్లికేట్ ఓట్లను తొలగించడం, కొత్తగా అర్హులైన వారికి అవకాశం కల్పించడం. జరుగుతుంది. కుటుంబంలో ఎవరైనా కొత్తగా 18 ఏళ్ళు నిండిన వారు ఉంటే, వారి వయస్సును ధృవీకరించే పత్రాలు (పుట్టిన తేదీ పత్రం లేదా పదో తరగతి మార్కుల జాబితా). 1సర్వే నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి పత్రాలు సిద్ధం చేసుకోవాలి, అధికారులు ఏయే వివరాలు అడుగుతారు అనే విషయాల తెలియజేస్తారని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖఐ రవీంద్రారెడ్డి ఎం ఆర్ ఓ సిబ్బంది సచివాలయం సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ భాష అటెండర్ లక్ష్మన్న.మరియు 37బూత్ కన్వీనర్ బెలగల్ జగదీష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నేషన్స్ కప్ మహిళల హాకీ టోర్నమెంట్..

# సెమీస్‌లో భారత్



నేషన్స్ కప్ మహిళల హాకీ టోర్నమెంట్లో భారత్ సెమీస్ కు దూసుకెళ్లింది. మంగళవారం ఆక్లాండ్ లోని నార్త్ హార్బర్ నేషనల్ హాకీ సెంటర్ లో జరిగిన పూల్ ఎ రెండో మ్యాచ్ లో భారత్ 2-1 తేడాతో జపాన్ ను ఓడించింది. భారత్ తరఫున కెప్టెన్ సలీమా టెటే 33వ నిమిషంలో, ఫార్వర్డ్ లాల్ రెమ్ సియామి 49వ నిమిషంలో గోల్స్ చేశారు. ప్రత్యర్థి జట్టులో హిరామిట్సు 35వ నిమిషంలో గోల్ చేసింది. వరుసగా రెండు విజయాలు సాధించి పూల్ ఎలో ఆరు పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో ఉంది. జూన్ 18న జరిగే తమ చివరి గ్రూప్ దశ మ్యాచ్ లో ఉరుగ్వేతో తలపడనుంది.



# వరుసగా రెండు ఓటములు..

శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్లో ఫేవరెట్ గా బరిలోకి దిగిన భారత్ 'ఎ' జట్టు ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. వైభవ్ సూర్యవంశీ, ప్రభ్ సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ వంటి ప్రతిభావంతులున్నా ఇండియా 'ఎ' జట్టు ఆశించిన ప్రదర్శన చేయట్లేదు. దీంతో జట్టు టైటిల్ గెలవడం కాదు కదా కనీసం ఫైనల్ కు చేరడం కూడా కష్టంగా కనిపిస్తోంది. తిలక్ వర్మ సారథ్యంలోని ఈ యువ జట్టు శ్రీలంక 'ఎ'పై ఓటమి అంచుల వరకు వెళ్లి చివరకు ఎనిమిది పరుగుల తేడాతో గట్టెక్కింది. తర్వాత అఫ్గాన్ తో మ్యాచ్ లో బ్యాటర్లు రాణించినా బౌలర్లు చేతులెత్తేశారు. దీంతో ఆ మ్యాచ్ లో భారత్ డ్రెఎల్ ప్రకారం 4 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇక, తాజాగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో టాప్ ఆర్డర్ నిరాశపర్చడంతో భారత్ భారీ స్కోరు చేయలేకపోయింది. బౌలింగ్ దళం కాస్త మెరుగైన ప్రదర్శన చేయడంతో మ్యాచ్ సూపర్ ఓవర్ దాకా వెళ్లినా చివరకు ఓటమే ఎదురైంది.

### ఫైనల్కు చేరుతుందా?

ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇండియా ఎ జట్టు ఫైనల్ కు చేరాలంటే బుధవారం అఫ్గాన్ తో ఆడాల్సిన చివరి మ్యాచ్ లో తప్పక గెలవాలి. అది కూడా భారీ విజయమై ఉండాలి. అలా అయితేనే భారత్ ఎ ఫైనల్ చేరే అవకాశాలుంటాయి. ఒకవేళ అఫ్గానిస్థాన్ చేతిలో ఓడితే తిలక్ సేన ఇంటిముఖం పట్టాల్సిందే. అదే సమయంలో అఫ్గాన్ తమ చివరి మ్యాచ్ లో శ్రీలంకపై భారీ తేడాతో గెలిస్తే సమీకరణాలు మరింత క్లిష్టంగా మారతాయి. ఎందుకంటే అఫ్గానిస్థాన్ పై ఇండియా.. శ్రీలంకపై అఫ్గాన్ విజయం సాధిస్తే అప్పుడు మూడు జట్లూ నాలుగేసి పాయింట్లతో ఉంటాయి. మెరుగైన నెట్ రన్ రేట్ ఉన్న మొదటి రెండు జట్లు ఫైనల్కు అర్హత సాధిస్తాయి. ఒకవేళ అఫ్గాన్ చివరి రెండు మ్యాచ్ ల్లో ఓడిపోతే భారత్, శ్రీలంక ఫైనల్ లో తలపడతాయి.

### ఇండియా ఎ జట్టులోకి అశోక్ శర్మ

ఇండియా ఎ జట్టులోకి ఫాస్ట్ బౌలర్ అశోక్ శర్మను తీసుకున్నారు. ఈ ముక్కోణపు సిరీస్ లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని యుధ్వీర్ సింగ్ భుజం గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. అతడి స్థానంలో అశోక్ ను ఎంపిక చేశారు. ఐపీఎల్ 2026లో గుజరాత్ కు ఆడిన అశోక్.. ఓ మ్యాచ్ లో 154.2 కి.మీ. వేగంతో బంతిని విసిరి వార్తల్లో నిలిచాడు.

# వైభవ్ వివాదం.. స్పందించిన బీసీసీఐ

గత కొన్నాళ్లుగా తన ఆట తీరుతో హాట్టాపిక్గా మారిన భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ.. ఇప్పుడు తన ప్రవర్తనతో వార్తల్లో నిలిచాడు. భారత్- 'ఎ' జట్టు తరఫున శ్రీలంక పర్యటనలో ఉన్న ఈ పిల్లాడు.. ముక్కోణపు వన్డే సిరీస్ ఆడుతున్నాడు.

ఇందులో భాగంగా శ్రీలంక- 'ఎ' జట్టుతో సోమవారం జరిగిన మ్యాచ్లో వైభవ్ సూర్యవంశీ వ్యవహారశైలి వివాదాస్పదంగా మారింది. దంబుల్లా వేదికగా ఈ మ్యాచ్లో శ్రీలంక భారత్- 'ఎ' జట్టుపై సూపర్ ఓవర్లో విజయం సాధించింది.

ఈ క్రమంలో లంక ప్లేయర్ విశేన్ హలంబగే.. భారత ఆటగాళ్లు వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి.. ''మ్యాచ్ అయిపోయింది. నువ్వు ఇక ఇంటికి వెళ్లు'' అని రెచ్చగొట్టినట్లు తెలిసింది. దీంతో సహనం కోల్పోయిన వైభవ్.. అతడిపైకి దూసుకెళ్లాడు. విశేన్ను వెనక్కి నెట్టేయగా.. అతడూ వైభవ్ను తోసేశాడు.

ఇంతలో లంక సీనియర్ ప్లేయర్ డిక్విల్లా ఇద్దరినీ విడదీసి.. వైభవ్ను అక్కడి నుంచి పంపించాడు. అయితే, వైభవ్ వెళ్తూ వెళ్తూ వేలు చూపించి బెదిరించినట్లు కనిపించింది. ఈ నేపథ్యంలో పదిహేనేళ్ల వైభవ్ వ్యవహారశైలిపై విమర్శలు వస్తున్నాయి. అయితే, ఇది అనధికారిక మ్యాచ్ కాబట్టి ఐసీసీ పెద్దగా చర్యలు తీసుకునే అవకాశం లేనట్లు కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (ఆఇఇఐ) తాజాగా వైభవ్ సూర్యవంశీ వివాదం గురించి స్పందించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ.. ''ఇండియా- 'ఎ' జట్టు కీలక టోర్నమెంట్ ఆడుతోంది. వర్ధమాన క్రికెటర్లు టీమిండియాలోకి వచ్చేందుకు ఇదొక మంచి అవకాశం.

ముక్కోణపు వన్డే సిరీస్ రూపంలో వారికి తమను తాము నిరూపించుకునే అవకాశం దొరికింది. కాబట్టి వాళ్లంతా కేవలం ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలి. ఇతరత్రా విషయాలను పట్టించుకోకూడదు. అలా చేస్తే ఏకాగ్రత దెబ్బతింటుంది.

అక్కడికి ఎందుకు వెళ్లారో ఆ విషయంపై మాత్రమే దృష్టి పెట్టండి. ప్రతి ఒక్కరు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ఈ ట్రై సిరీస్లో ఇండియా విజేతగా నిలవగలదు. మా దృష్టి మొత్తం విజయం మీదే కేంద్రీకృతమై ఉంది. ఆటగాళ్లు అందుకు అనుగుణంగా నడుచుకోవాలి'' అని దేవజిత్ సైకియా పరోక్షంగా భారత క్రికెటర్లను హెచ్చరించాడు.

కాగా ఈ మ్యాచ్ సందర్భంగా సూపర్ ఓవర్ విషయంలో కెప్టెన్ తిలక్ వర్మ సైతం అంపైర్లతో వాగ్వాదానికి దిగిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. లంక, భారత్తో పాటు అఫ్గనిస్తాన్ కూడా ఈ ట్రై సిరీస్లో భాగమైంది. భారత్ ఇప్పటి వరకు మూడు మ్యాచ్లు ఆడి రెండు ఓడిపోయింది.

# కల్కి-2 'సుమతి'...సస్పెన్స్!



బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సృష్టించిన 'కల్కి 2898ఎడీ' సీక్వెల్‌కు సంబంధించిన ఓ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఈ సీక్వెల్లో భాగం కానున్నట్లు తెలుస్తోంది. కానీ ఆమె పాత్ర విషయంలో మాత్రం ట్విస్ట్ ఇచ్చేలా ఉంది ఈ న్యూస్. గతంలో ప్రచారం జరిగినట్లుగా ఆలియా సినిమాలో 'సుమతి' పాత్రను పోషించడం లేదట. నిజానికి కల్కి మొదటి భాగంలో దీపికా పదుకొనె పోషించిన సుమతి పాత్ర కీలకంగా ఉంటుంది. కానీ వర్కింగ్ అవర్స్, రెమ్యునరేషన్ వంటి కారణాలతో దీపికా ఈ సీక్వెల్ ను వైదొలిగింది.

ఈ నేపథ్యంలో దీపిక పోషించిన 'సుమతి' పాత్రలో ఎవరు నటిస్తారనే విషయంపై గత కొద్దిరోజులుగా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే 'కల్కి 2' బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ జాయిన్ అయినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. కానీ ఆమెది సుమతి రోల్ కాదు. సినిమాలో కీలకంగా వచ్చే ఓ స్పెషల్ రోల్లో కనిపించబోతున్నట్లు సినీ వర్గాల సమాచారం. అంతేకాదు ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్ను కూడా పూర్తి చేసేసిందట. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు కనెక్ట్ అయిన ఆలియా ఈ విజువల్ వండర్లో నటిస్తే సినిమాకు మరింత మైలేజ్ రావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక దీపిక ప్లేస్లో స్టార్ క్వీన్ సాయి పల్లవి నటిస్తోంది. త్వరలోనే ఆలియా భట్తో పాటు సాయి పల్లవి ఆన్ బోర్డ్ పై అధికారక ప్రకటన చేసే అవకాశం ఉంది.

# విశ్వంభర ఎప్పుడూ...?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్ కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది.దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న మరో భారీ చిత్రం కూడా వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో రెండు చిత్రాల మధ్య తగినంత గ్యాప్ ఉండేలా ప్లానింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో దసరా సీజన్ లేదా ఈ ఏడాది చివరిలోని మరో అనుకూలమైన తేదీ మాత్రమే 'విశ్వంభర'కు అందుబాటులో ఉన్న ఉత్తమ ఎంపికగా కనిపిస్తోంది. అభిమానులు కూడా ఇకపై మరిన్ని వాయిదాలు లేకుండా సినిమాను త్వరగా విడుదల చేయాలని కోరుతున్నారు.ఇక ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా స్టార్ హీరోయిన్ త్రిష నటిస్తున్నారు. భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తుండగా, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్తో చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.

# 'బ్లడీ రోమియో' లొకేషన్ వేట

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో దూసుకుపోతున్న న్యాచురల్ స్టార్ నాని, 'ఓజీ' సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టైలిష్ డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'బ్లడీ రోమియో' . నిహారిక ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే నెల (జూలై) నుంచి స్టార్ట్ కానుందట. ఈ లోపే సినిమాను విజువల్స్ పరంగా చాలా గ్రాండ్గా చూపించేందుకు డైరెక్టర్ సుజీత్ అండ్ టీమ్ రంగంలోకి దిగింది. ప్రస్తుతం సుజీత్ తన టెక్నికల్ టీమ్తో కలిసి లండన్లో లొకేషన్ల వేటలో బిజీగా ఉన్నారట. ఈ మూవీకి సంబంధించిన మెజారిటీ భాగం విదేశాల్లోనే ప్లాన్ చేసినట్లు సమాచారం. లండన్, బుడాపెస్ట్, హంగేరీ వంటి అందమైన, కాస్ట్లీ లొకేషన్లలో సినిమాలోని కీలకమైన యాక్షన్, డ్రామా సీన్లను చిత్రీకరించనున్నారని సమాచారం. ఈ సినిమా మొత్తం షూటింగ్లో దాదాపు 80 శాతానికి పైగా యూరప్లోనే జరగనున్నట్లు ప్రచారం జరుగుతుంది. హైదరాబాద్లో కేవలం ఒక 20 శాతం మాత్రమే టాకీ పార్ట్ షూట్ చేస్తారని టాక్. ఇప్పటికే రిలీజ్ అయిన యానిమేటెడ్ గ్లింప్స్లో నాని 'చెఫ్ కమ్ గ్యాంగ్‌స్టర్'గా కనిపించి సినిమాపై అంచనాలను భారీగా పెంచేశారు. సుజీత్ మార్క్ స్టైలిష్ టేకింగ్కు తోడు, నాని విలక్షణ నటనతో ఈ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయం అని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 'శ్రద్ధా'గా... గ్లామర్‌కు సై



'జెర్సీ', 'కలియుగం 2064' చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన నటి శ్రద్ధా శ్రీనాథ్ ఇటీవల తన పంథా మార్చారు. ఇన్నాళ్లు పద్ధతైన పాత్రలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ, తాజాగా గ్లామర్ డోస్ పెంచేందుకు సిద్ధమయ్యారు. కెరీర్ ప్రారంభంలో స్కిన్ షోకు దూరంగా, కేవలం నటనకు మాత్రమే ప్రాధాన్యమిచ్చే పాత్రలను ఎంచుకుంది. ఆ తర్వాత కాలంలో డిమాండ్కు తగ్గట్లుగా గ్లామర్ పాత్రలు చేయడానికి కూడా సిద్ధమని తెలిపింది.తెలుగులో అనేక చిత్రాల్లో నటించింది. న్యాచురల్ స్టార్ నాని నటించిన జెర్సీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తల్లి పాత్రలో అద్భుతమైన నటనతో మంచి మార్కులు కొట్టేసింది. అంతకు ముందు 2015లో మల యాళంలో వచ్చిన కోహినూర్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపె ట్టింది. ఆ తర్వాత ముంగారు మేల్ 2, ఉర్వి, కాట్రు వెళియదై, ఇవన్ తంతిరాన్, విక్రమ్ వేద, రిచి, కృష్ణ అండ్ హిజ్ లీలా, డాకు మహారాజ్ వంటి చిత్రాల్లో నటించింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించింది. కాగా, టాలీవుడ్లో 'జెర్సీ' వంటి క్లాసిక్ సినిమాలతో హోమ్లీ పాత్రల్లో మెప్పించిన నటి శ్రద్ధా శ్రీనాథ్.. ఇప్పుడు గ్లామర్ పాత్రలకు సై అంటోంది. గతంతో పోలిస్తే తన పాత్రల్లో గ్లామర్ డోస్ పెంచుతూ, సోషల్ మీడియాలో సైతం అదిరిపోయే హాట్ ఫొటోషూట్ లతో అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. ఇటీవల కాలంలో మాల్దీవులు లేదాథాయ్లాండ్ వంటివెకేషన్స్‌లో బికినీ లేదా ట్రాన్స్‌పరెంట్ నెట్ డ్రెస్‌లతో కుర్రకారును ఆశ్చర్యపరుస్తోంది. కేక పెట్టించే అందాలతో కుర్రకారు మనసులు కొల్లగొట్టేస్తుంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు చేస్తూనే, కమర్షియల్ సినిమాల్లో అవసరమైన మేర అందాలను ఆరబోయడానికి కూడా తాను సిద్ధమని స్పష్టం చేస్తోంది. సోషల్ మీడియా సందడి: ఈమె షేర్ చేసే స్టైలిష్, గ్లామరస్ ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి.

# బాక్సాఫీస్ బిగ్ ఫైట్



ఈ వారం బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోరు నెలకొనబోతోంది. జూన్ 19న ఒకేసారి ఆరు విభిన్న జానర్ల సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానుండటంతో సినీ అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. యాక్షన్, ఎమోషన్, రొమాన్స్, ఫ్యామిలీ డ్రామా, సస్పెన్స్, లవ్ స్టోరీలతో తెరకెక్కిన ఈ చిత్రాలు థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమయ్యాయి. ముఖ్యంగా స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం'తో పాటు విజయ్ ఆంటోనీ, రష్మిక మందన్న, షాహిద్ కపూర్ వంటి ప్రముఖుల చిత్రాలు కూడా విడుదలవుతుండటంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారింది.

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' ఈ వారంలో అత్యంత చర్చనీయాంశమైన చిత్రాల్లో ఒకటి. దర్శకురాలు నందినీ రెడ్డి రూపొందించిన ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్తో పాటు యాక్షన్ అంశాలకు కూడా పెద్దపీట వేశారు. ఇక విజయ్ ఆంటోనీ హీరోగా నటించిన 'వంద దేవుళ్లు' కూడా ఈ వారంలో విడుదల కానున్న క్రేజీ చిత్రాల్లో ఒకటి. 'బిచ్చగాడు' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన దర్శకుడు శశితో కలిసి విజయ్ ఆంటోనీ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు పెరిగాయి. మరోవైపు చాలా కాలం తర్వాత 'ట్రాన్స్ఫర్ త్రిమూర్తులు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు వడ్డే నవీన్ . రాశి సింగ్ హీరోయిన్గా నటించిన ఈ చిత్రం భావోద్వేగ కథాంశంతో తెరకెక్కింది. వడ్డే నవీన్ను మళ్లీ ప్రధాన పాత్రలో చూడబోతుండటంతో ఆయన అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

'మంజుమ్మెల్ బాయ్స్'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు చిదంబరం రూపొందించిన 'బాలన్: ది బాయ్' కూడా ఈ వారమే విడుదల కానుంది. తల్లి-కొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే ఈ ఎమోషనల్ డ్రామా మలయాళ సినిమాల అభిమానులను ప్రత్యేకంగా ఆకట్టుకునే అవకాశం ఉంది.మరోవైపు హర్షిత్, స్నేహ మణిమేకలై జంటగా నటించిన 'దీవానా' చిన్న సినిమాగా వస్తున్నప్పటికీ మంచి బజ్ సంపాదించుకుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ విడుదల చేయడం విశేషం. ఇక బాలీవుడ్ నుంచి వస్తున్న అర్బన్ రొమాంటిక్ డ్రామా 'కాక్టెయిల్ 2' కూడా జూన్ 19న విడుదల కానుంది. షాహిద్ కపూర్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని హోమి అడజానియా తెరకెక్కించారు. ఒకే రోజు ఆరు సినిమాలు విడుదలవుతుండటంతో ఈసారి బాక్సాఫీస్ పోటీ ఆసక్తికరంగా మారింది. మరి ఈ ఆరు చిత్రాల్లో ఏది ప్రేక్షకుల మనసు గెలిచి బాక్సాఫీస్ విన్నర్గా నిలుస్తుందో తెలుసుకోవాలంటే జూన్ 19 వరకు వేచి చూడాల్సిందే.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151, And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.